జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ | బుధవారం 20 మే 2026 | సంపుటి : 01 | సంచిక : 117 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పరిశ్రమలకు, పెట్టుబడులకు

# మరింత ప్రోత్సాహం



- 18 నెలల్లో ఉత్పత్తి ప్రారంభించాలి
- రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు
- ఏటా 9 లక్షల మోటార్‌సైకిళ్లను ఉత్పత్తి చేస్తామని ప్రతినిధుల హామీ
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు బుల్లెట్ 350 నమూనా
- రూ. 2,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్న బుల్లెట్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్‌సైకిల్ తయారీ ప్రాజెక్టును 18 నెలల్లో పూర్తి చేసి, ఉత్పత్తిని ప్రారంభించాలని ఆయన నిర్దేశించారు. ఈ ప్రాజెక్టు విజయవంతంగా అమలు అయ్యేలా చూడటానికి, రాష్ట్ర ప్రభుత్వం సాధ్యమైన ప్రతి సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉందని ఆయన కంపెనీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో రాయల్ ఎన్‌ఫీల్డ్ జజూా గోవిందరాజన్ నేతృత్వంలోని ఒక ప్రతినిధి బృందం సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసింది. తిరుపతి జిల్లా, సత్యవేడు మండలం, రల్లకుప్పం ప్రాంతంలో రూ. 2,500 కోట్ల - మిగతా3లో



## మత్స్యకారుల సేవలో రెండో ఏడాది నిధులు

- 100 బోట్లలో ర్యాలీగా వచ్చి ప్రభుత్వానికి మత్స్యకారుల కృతజ్ఞతలు
- మత్స్యకారులకు లోకేశ్ ఆత్మీయ స్వాగతం
- మాట మీద నిలబడే తత్వం మత్స్యకారుల నుంచే నేర్చుకోవాలన్న మంత్రి

**అమరావతి**

'మత్స్యకారుల నుంచే మాట మీద నిలబడే తత్వం అందరం అలవర్చుకోవాలి' అని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. 'మత్స్యకారుల సేవలో' రెండో ఏడాది నిధుల విడుదల సందర్భంగా వంద బోట్లపై వచ్చిన మత్స్యకారులు సీఎం, ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారులను ఇంటికి ఆహ్వానించిన మంత్రి లోకేశ్ వారితో ఆప్యాయంగా మాట్లాడి ఆత్మీయ ఆతిథ్యం అందించారు. మత్స్యకారుల నుంచే మాట మీద నిలబడే తత్వాన్ని అందరూ అలవర్చుకోవాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమం కింద రెండో ఏడాది నిధులు విడుదల చేసిన సందర్భంగా వెంకటపాలెం, తుమ్మలపాలెం, సీతానగరం, కుమ్మరపాలెంలకు చెందిన మత్స్యకారులు వంద బోట్లతో కృష్ణా నదిలో ర్యాలీ నిర్వహించి ముఖ్యమంత్రికి, ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు - మిగతా3లో

## రాష్ట్రంలో వెయ్యి మినీ మార్టులు



- మార్కెట్ కంటే తక్కువ ధరకే: మంత్రి నాదెండ్ల
- ఏపీలో వెయ్యి మినీ మార్టులను ఏర్పాటు
- వెల్లడించిన మంత్రి నాదెండ్ల
- మార్కెట్ కంటే తక్కువ ధరలో ఉండేలా ఏర్పాట్లు చేస్తామని వెల్లడి
- సరఫరా వ్యవస్థలో సమన్వయం పెంపొందించడమే లక్ష్యమని స్పష్టం

## భారత్‌కు అపాచీ హెలికాప్టర్లు,

# ఎం777ఏ2 హోవిట్జర్లు

ప్రతిపాదనలకు అమెరికా గ్రీన్ సిగ్నల్

భారత్‌కు కీలక ఆయుధాలు, పరికరాల సరఫరాకు అమెరికా గ్రీన్ సిగ్నల్

అపాచీ సర్వీసుల డీల్ విలువ రూ.1,909 కోట్లు

హోవిట్జర్ నిర్వహణ మద్దతు అంచనా వ్యయం రూ.2,217 కోట్లు





## అభివృద్ధి జరగకపోవడానికి అసలు కారణం

# నక్సలిజమే

- వారి త్యాగాల వల్లే మార్చి 31 కంటే ముందే నక్సలిజాన్ని నిర్మూలించాం
- బస్తర్ నక్సల్స్ రహిత ప్రాంతంగా మారడం అందరికీ గర్వకారణం
- అభివృద్ధి జరగకపోవడానికి అసలు కారణం నక్సలిజమేనని వ్యాఖ్య

## మగవాళ్లు వేటకు వెళ్తే

# మహిళలు సీవీడ్ పండించాలి

దబ్బులే దబ్బులు: సీఎం చంద్రబాబు

నెల్లూరు జిల్లాలో 'మత్స్యకారుల సేవ' కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

చరిత్రలో తొలిసారిగా రూ.260 కోట్లు మత్స్యకారుల ఖాతాల్లో వేశామని వెల్లడి

1,30,796 కుటుంబాలకు ఆర్థికసాయ చేశామని స్పష్టం




**అమరావతి**

తీరం మనదే. బోటూ మనదే. వేటా మనదేనంటూ సీఎం చంద్రబాబు మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. ఎవరైనా వస్తే రానిచ్చే పరిస్థితి లేదన్నారు. ఎవరి కోసమో మన జీవనోపాధి కోల్పోవడమేంటి అని ప్రశ్నించారు. నెల్లూరు జిల్లా తుమ్మలపెంట వేదికగా 'మత్స్యకారుల సేవ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ చరిత్రలో తొలిసారిగా 260 కోట్లు రూపాయలను మత్స్యకారుల ఖాతాల్లో వేసినట్లు తెలిపారు. మన సరిహద్దుల వరకూ ఎన్ని చేపలుంటే అన్నీ పట్టుకోవచ్చని అలానే విదేశీ మార్కెట్లకు ఉత్పత్తి, ఎగుమతి - మిగతా3లో

## భారత్‌లో తీవ్రమైన ఆర్థిక తుపాను రాబోతుంది

- శ్రామిక వర్గాన్ని నష్టపరిచి, బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఆర్థిక వ్యవస్థను రూపొందించారని విమర్శ
- పౌరులను విదేశీ ప్రయాణాలను తగ్గించుకోమని కోరుతున్న ప్రధాని, తాను మాత్రం తరచూ విదేశాలకు వెళుతున్నారు.



# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి: సీపీఐ వినూత్న నిరసన

**ట్రాక్టర్‌ను తాడుతో లాగి నిరసన తెలిపిన నాయకులు**

**సామాన్యుడి నడ్డి విరుస్తున్న ధరల పెరుగుదల**

**సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ (శైలజ) ధ్వజం**

**ఎటపాక, మే 19 (ప్రజాజ్యోతి):** నింగినంటుతున్న పెట్రోల్, డీజిల్ ధరలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. పెరుగుతున్న ఇంధన ధరలకు నిరసనగా ట్రాక్టర్‌కు తాడు కట్టి చేతులతో లాగుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ వినూత్న ప్రదర్శన స్థానికంగా అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కందుకూరి స్వర్ణ (శైలజ) మాట్లాడుతూ, పాలకుల తప్పుడు విధానాల వల్ల రాష్ట్రంలో పెట్రోల్ ధర లీటరుకు రూ. 113కు, డీజిల్ ధర రూ. 101కు చేరిందని మండిపడ్డారు. ప్రభుత్వం అదనంగా పెట్రోల్‌పై రూ. 3.29, డీజిల్‌పై రూ. 3.14 చొప్పున పన్నుల భారం మోపడం దుర్మార్గమన్నారు. "ఇంధన ధరల పెరుగుదల ప్రభావం నిత్యావసర సరుకులపై పడి ధరలు అమాంతం పెరిగిపోయాయి. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు బ్రతికే పరిస్థితి లేకుండా పోయింది."అని అన్నారు.రవాణా ఖర్చులు విపరీతంగా పెరగడం వల్ల రైతులు, ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. డీజిల్ ధరల భారం మోయలేక రవాణా రంగం పూర్తిగా కుదేలవుతోందని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెంచిన ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు, సీనియర్ నాయకులు వల్లభనేని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గడ్డం భద్రమ్మ, పూస రాఘవులు, ఏడిద సుబ్బారావు, పీడియాల రంగమ్మ, గడ్డం వెంకటేశ్వర్లు, పద్దం సత్తెమ్మ, సత్యరాజు, జుట్టు పాక రవి, దానే సావిత్రి, అన్నపూర్ణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.



# ఘనంగా కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి

**ఎటపాక మండల కేంద్రంలో అంజలి ఘటించిన నాయకులు**


**ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలి: ఐ.వి.**

**ఎటపాక, మే 19 (ప్రజాజ్యోతి):** భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎటపాక మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూనెం వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి. పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు సుందరయ్య చిత్రపటంపై పూలు చల్లి అంజలి ఘటించారు. నివాళుల అనంతరం "సుందరయ్య జీవిత చరిత్ర – ప్రస్తుత పరిస్థితులు మన కర్తవ్యం" అనే అంశంపై ముఖ్య నేతలు, సభ్యులతో ప్రత్యేక చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఐ.వి. మాట్లాడుతూ, పేదల పక్షాన, భూపోరాటాల కోసం సుందరయ్య చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. నేటి రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కాకా అర్జున్ దొర, మండల కమిటీ సభ్యులు ఇరపా సత్యం, బుద్దుల భద్రయ్య, సోందె రామారావు, జి.హుస్సేన్, పూనెం వెంకట్రావు, సవలం రాము, సీసం అర్జున్, పెనుబల్లి భీష్మారావు, జి.కమల, పూనెం కన్నయ్య తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యను పరిష్కరించాలి





**సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు**

**రాయచోటి మే 19 ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డు ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో గత 20 రోజులుగా సరైన తాగునీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు నీటి కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని అందించడంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు కాలనీలో ఉన్న పైప్‌లైన్ సమస్యలను వెంటనే పరిశీలించి, తగిన మోటార్లు ఏర్పాటు చేసి ప్రతి రోజు క్రమం తప్పకుండా తాగునీరు సరఫరా చేయాలని అలాగే తాగునీటి సమస్య శాశ్వత పరిష్కార మార్గమైన వెలిగల్లు ప్రాజెక్టు పైపులైన్ ద్వారా ఏర్పాటు చేయాలని ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన హెచ్చరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు పి ఆంజనేయులు, మహేష్, మహిళా సమాఖ్య నాయకురాలు రమాదేవి, పట్టణ నాయకులు మల్లీ, బాబా తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ని పరామర్శించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ .



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శత్రుచర్ల విజయరామరాజు ని విశాఖపట్నం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

## గోవిందపల్లె మెట్ట వద్ద రోడ్డు ప్రమాదం




**నంద్యాల (గోవింద పల్లె) ప్రజాజ్యోతి :మే=19** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని సిరివెళ్ల మండలం గోవిందపల్లె మెట్ట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రుద్రవరం నుంచి నంద్యాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, గోవిందపల్లె మెట్ట బ్రిడ్జి కింద నుంచి కామ్రేన్‌పల్లె రోడ్డుకు వెళ్తున్న పెద్ద సిద్దయ్య బైకును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పెద్ద సిద్దయ్య తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది.

## వరుసగా రెండవ సంవత్సరం మత్స్యకారుల సేవలో సిఎం చంద్ర బాబు

**నంద్యాల:మే=19 ప్రజాజ్యోతి** నెల్లూరు : తుమ్మలపెంట గ్రామంలో వరుసగా రెండవ సారి 'మత్స్యకారుల సేవలో' సీఎం చంద్రబాబు ప్రతి మత్స్యకారునికి సంవత్సరానికి రూ 20 వేలు ఇస్తున్న కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమంలో కీలక వ్యాఖ్యలు చేసి చంద్ర బాబు బోటు మనదే.. వేట మనదే ఇది సిబిఎన్ మాట.. మన రాష్ట్ర తీరంపై మనకే పూర్తి హక్కులు ఇతర రాష్ట్రాల వాళ్లు మన రాష్టం మనజలాల్లోకి వేట కోసం వస్తే శాటిలైట్ ద్వారా గుర్తించి వెనక్కి పంపుతాం. మత్స్యకారులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది మత్స్యకారులకు పడవలు, వలలు ఇస్తున్నాం ప్రతి కుటుంబాని రూ:20 వేలు మొత్తం1.30 లక్షల కుటుంబాలకు లబ్ది మంగ్లవారం కావలిలో నిదులు విడుదల చేసిన ఏపీ సిఎం చంద్ర బాబు నాయుడు. మత్స్యకారులు చనిపోతే పరిహారం ఇస్తున్నాం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు అని టిడిపి నాయకులు మండి పడుతున్నారు. సంఘం నాయకులు దిబ్బరాజు, నరసింహుడు, ప్రమీల, మార్తమ్మ, జోసఫ్ ,అచ్చమ్మ, లక్ష్మీదేవి, సుశీల, శోభ రాణి, గజ్జలమ్మ, రాణి,మురళి తదితరులు పాల్గొన్నారు.




## అభినయ్ దర్శన్ పై దాడి అమానుష్యం

**బనగానపల్లె :మే=19 ప్రజాజ్యోతి** భరోసా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ క్రైస్తవ సేవకుడు అభినయ్ దర్శన్ పై వివక్షర హితముగా దాడి చేయడం అమాను ష్యమని మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి ఖండించారు మంగళవారం నాడు బనగానపల్లె పట్టణంలో మాల మహా నాడు కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు దళిత క్రైస్తవులపై దాడులు అధికమ య్యాయని ఆరోపించారు అల్లూరి సీతారా మరాజు జిల్లా కొత్తగూడెం మండ లంలో వినయ్ దర్శన్ దళిత క్రైస్తవ సమస్యలపై పాదయాత్ర చేస్తుండగా దాడి చేయడం హేమమైన చర్య అని ఖండించారు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు గాజుల గౌస్ పీరా పాల్గొన్నారు



# చదువుతో ఉజ్వల భవిష్యత్ బిసి రాజారెడ్డి

**నా తల్లిదండ్రులు కీ. శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ప్రతిభా నగదు పురస్కారాలు**





**బనగానపల్లె:మే=19 ప్రజాజ్యోతి** నియోజకవర్గ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన ఇల్లూరు కొత్తపేట జెడ్పి హైస్కూల్ విద్యార్థి సాయి చేతన్ (590) కు రూ.50 వేల నగదు బహుమతి అందజేసిన బిసి రాజారెడ్డి .ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన 56 మంది విద్యార్థులకు రూ.5000 చొప్పున నగదు పురస్కారాలు అందించిన బిసి రాజారెడ్డి. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణం కరీంబాగ్ లోని మీా ఫంక్షన్ హాల్ నందు మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి బనగానపల్లె నియోజవర్గంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తూ పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బిసి రాజారెడ్డి సొంత నిధులతో ప్రతిభా నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేటలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యనభ్యసిస్తున్న యెగిలిశెట్టి సాయి చేతన్ అనే విద్యార్థి పదో తరగతి ఫలితాల్లో 600 గాను 590 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలువగా ఆ విద్యార్థికి రూ.50 వేల నగదు, మెమెంటో అందజేసి సత్కరించారు. అలాగే నియోజకవర్గంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలిల పాఠశాలలతో పాటు మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ తదితర ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ ర్యాంకు సాధించిన 56 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున నగదు, మెమెంటో అందజేసి అభినందించారు.

## నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నాయకులు



**ఎటపాక, మే 19 (ప్రజాజ్యోతి):** ఎటపాక నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన వి. కృష్ణను మంగళవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ కార్యా లయం లో ఆయనను కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు తామంతా పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా నాయకులు సీఐకి వివరించారు. ఈ మర్యాదపూర్వక కలయికలో వైకాపాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. వారిలో ఆకుల వెంకట రామారావు (పెద్దోడు) ఎటపాక మండల అధ్యక్షుడు, కురినాల వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి, గొంగడి వెంకటరామిరెడ్డి గుండాల ఎంపిటిసి, తోట శశి కుమార్ యువజన విభాగం అధ్యక్షుడు, గుడిమల్ల నాగలక్ష్మి మహిళా విభాగం అధ్యక్షురాలు, దారా రమేష్ రైతు విభాగం అధ్యక్షుడు, చిచ్చడి రామారావు ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడు, కాకాని సురేష్, ఎర్ర గొర్ల నరసింహారావు, గుండి రాము, ముత్తి బోయిన రాము, ముక్కు కల్పన, ముక్కు శ్రీను, నెర్రిబోయిన సందీప్, గుండి రామారావు, కొత్తపల్లి సతీష్, సీశం వెంకటేష్, కొత్తపల్లి సాత్విక్, నడిపింటి దుర్గాప్రసాద్, మై సాక్షి రాకేష్, ఎర్ర ఏడుకొండలు, చల్లమణి, పేరాల మోహన్ రావు, చిలుకూరు నాగేశ్వరరావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాస్టర్ అభినయ దర్శన్ పై హత్యాయత్నం చేసిన మతోన్మాదులనుకఠినంగా శిక్షించాలి దళిత ప్రజాసంఘాల డిమాండ్



**మే 19 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** అల్లూరు సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం పరిధిలో ప్రజా సమస్యలపై యాత్ర చేస్తున్నటువంటి పాస్టర్ అభినయ దర్శన్ పై దుండగులు మరణ ఆయుదాలతో దాడి చేసి హత్యాయత్నం చేశారు దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత ప్రజా సంఘాల నాయకులు ఏ.సీ దేవదానం, బి.జయరాజు, అబ్రాహాము, నాగేష్ అడ్వకేట్, పార్లపల్లి అబ్రహం, బాలస్వామి, పాస్టర్ యాకోబు ఏసీసీ టౌన్ ప్రెసిడెంట్ డిప్యూటీ తాసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షిం చాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

# సుప్రీంకోర్టు తీర్పు అత్యంత హర్షణీయం దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడిన సర్వోన్నత న్యాయస్థానం

**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గుడిపి సామేలు**

**మే 19 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు ప్రతినిధి)** పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పెదపేటలో దళిత, బహుజన వర్గాల సెంటిమెంట్లను కాలరాస్తూ, గొంతాలమ్మ దేవాలయ స్థలంలో ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు చట్టవిరుద్ధంగా చేపట్టిన రామాలయ శంకుస్థాపన ప్రయత్నాలకు బ్రేక్ వేస్తూ సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) ఇచ్చిన తీర్పును బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) పూర్తిగా హర్షిస్తోందని కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిపి సామేలు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ స్థలాలలో ఎటువంటి మతపరమైన కట్టడాలు కట్టకూడదని సుప్రీంకోర్టు స్పష్టమైన ఇంజంక్షన్ ఆర్డర్ జారీ చేయడం ద్వారా దేశంలో రాజ్యాంగం, చట్టం ఇంకా సజీవంగానే ఉన్నాయని నిరూపితమైందని ఆయన కొనియాడారు. ఈ తీర్పు దళిత సమాజ న్యాయసమ్మతమైన హక్కులకు, ఆత్మగౌరవానికి లభించిన దైవసమానమైన విజయమని ఆయన అభివర్ణించారు. ప్రజాప్రతినిధులమనే అహంకారంతో, అధికార బలంతో దళితులు దశాబ్దాలుగా పూజించుకునే బొంతలమ్మ (గొంతాలమ్మా) తల్లి ఆలయ ఉనికిని దెబ్బతీయాలని చూసిన వారికి సుప్రీంకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది. ప్రభుత్వ భూములను, రచ్చబండలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోరాదు కోర్టు తేల్చి చెప్పడం అత్యంత అభినందనీయం. బాధితుల పక్షాన నిలిచిన న్యాయం:పెదపేట కాలనీలోని పేద దళిత సామాజిక వర్గాల ఆవేదనను, వారి సంస్కృతీ సంప్రదాయాలను ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు గౌరవించింది. అర్ధరాత్రి వేళల్లో అక్రమంగా శంకుస్థాపనలు చేసి, గ్రామంలో మత సామరస్యాన్ని దెబ్బతీయాలని చూసిన ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు చర్యలకు న్యాయస్థానం సరైన బుద్ధి చెప్పింది.

**తీర్పును తక్షణమే అమలు చేయాలి:**
సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ ఇంజంక్షన్ ఆర్డర్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్థానిక అధి కారులు తూ.చా తప్పకుండా అమలు చేయాలి. ఆ వివా దాస్పద ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనధికారిక లేదా మతపరమైన నిర్మాణాలను సాగనివ్వకుండా యంత్రాంగం కఠి న చర్యలు తీసుకోవాలి. బహు జన సంస్కృతిపై, దళి తుల హక్కులపై ఎక్కడ దాడి జరిగినా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పి) బాధితుల పక్షాన నిలబడి అండగా ఉంటుందని, సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ చారిత్రాత్మక



తీర్పును మరోసారి హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని వారు స్పష్టం చేశారు.

# దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

**6 నెలల ఆదాయం రూ.4.50 లక్షలు...!**

**హోళగుంద, మే 19, ప్రజా జ్యోతి న్యూస్ -** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారుల సమక్షంలో ఈ లెక్కింపు చేపట్టారు. గడిచిన 6 నెలల కాలానికి గాను స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ. 4,50,000 (నాలుగు లక్షల యాభై వేల రూపాయలు) ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు.నగదుతో పాటు స్వామివారికి ఒక భక్తుడు సమర్పించిన 2 తులాల వెండి గుర్రం హుండీలో లభ్యమైందని పేర్కొ న్నారు. హుండీ లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ భద్రతను ఏర్పాటు చేశారు. ఎస్సై దిలీప్ కుమార్ గురజాల నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీరాం నాయక్, కానిస్టేబుల్ రాజగో పాల్‌లు లెక్కింపు ప్రక్రియను పర్యవేక్షించారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మ న్ వీరనా గప్ప, వైస్ చైర్మన్ లౌక్య నాయక్, కమిటీ సభ్యు లతో పాటు టీడీపీ జిల్లా కార్యదర్శి



మల్లికార్జున,నెరణికి,నెరణికి తాండా, కొత్తపేట గ్రామాలకు చెందిన భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వితంతువులకు గుడ్ న్యూస్ జూన్ 12 నుంచి కొత్త పెన్షన్లు




**నంద్యాల:మే=19 ప్రజాజ్యోతి** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఎన్ టి ఆర్ భరోసా పథకం కింద కొత్త వితంతు పెన్షన్ల మంజూరుకు మంత్రి అచ్చెన్నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు! క్లుప్తంగా ముఖ్య వివరాలు. పెన్షన్ అమౌంట్: ప్రతి నెలా రూ 4,000 నేరుగా అకౌంట్లోకి! పారంభ తేదీ: జూన్ 12 నుండి కొత్త పింఛన్ల పంపిణీ. దరఖాస్తు రుసుము: రూపాయి ఖర్చు లేదు.. పూర్తిగా ఉచితం! ముఖ్యమైన డాక్యుమెంట్లు: ఆధార్ కార్డ్, వైట్ రేషన్ కార్డ్, భర్త మరణ ధృవీకరణ పత్రం.

## మృతదేహానికి నివాళులు అర్పించిన కాటసాని తిరుపాల్ రెడ్డి



**బనగానపల్లె:మే=19 ప్రజాజ్యోతి** బనగానపల్లె మండలం కాపులపల్లె గ్రామ వైఎస్సార్సీపీ కార్యకర్త చిన్న పుల్లయ్య తల్లి వెంకట లక్ష్మమ్మ వయసు రీత్యా మృతి చెందడంతో వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించిన అవుకు మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఈకార్యక్రమంలో మహేష్,నీలి నాగేశ్వర్ రావు,నామాల శ్రీనివాసులు(పాలిష్ కట్టర్),నామాల ప్రసాద్,బుగ్గారెడ్డి,నామాల వెంకటేశ్వర్లు,నామాల ఆటో శ్రీను,నామాల తిమ్మరాజు,నామాల వెంకట స్వామి,ముల్లా నజీర్, మోరం చిన్న దస్తగిరి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 41 వర్ధంతి కార్యక్రమం. సిపిఎం



**కోవెలకుంట్ల:మే=19 ప్రజాజ్యోతి** కోయిలకుంట్ల పట్టణంలోని స్థానిక ఎల్ ఎం పి కాంపౌండ్ కాలనీ నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, ఉపాధి కూలీలతో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 41వ వర్ధంతి కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాములమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఏం సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీల సమస్యలపై మొదటి నుండి పోరాటం చేసి వ్యవసాయ కార్మిక సంఘాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపచేసిన మహా నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య గారు అని కొనియాడారు. ఆయన పుట్టిన కుటుంబం ధనవంతుల కుటుంబం అయినా పేదల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని తనకున్న వందలాది ఎకరాల భూములు పేదలకు పంచడం జరిగింది అన్నారు. పేదల కోసం నిరంతరం పరితపించే సుందరయ్య గారు తనకు పిల్లలు పుట్టకుండా త్యాగం చేసిన మహానుభావుడు. దక్షిణాది రాష్ట్రాలలో సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేసిన మొదటి వ్యక్తి అని, తను ఎంపీగా గెలిచిన తర్వాత సాధారణంగా సైకిల్ పై పార్లమెంటుకు వెళ్లే వారని ఇప్పటికీ దేశ చరిత్రలో ఆయనను ఆదర్శ రాజకీయ నాయకుడని చరిత్ర లో నిలబడి పోయారు అన్నారు. ఆయన స్ఫూర్తితో రైతులు, కార్మికులు ,వ్యవసాయ కూలీలసమస్యలపై రాబోవు కాలంలో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక.

## పాత్రికేయ మిత్రులారా ఇప్పటికైన మేలుకో

**నంద్యాల:మే=19ప్రజాజ్యోతి**
ఆర్థిక వెసులుబాటు లేక తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన మరో సీనియర్ జర్నలిస్ట్ విజయవాడ ఆంధ్రప్రభలో క్రైమ్ చీఫ్ గాపనిచేసినగణపతిరావు గారి మృతి అత్యంత బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరచి పింఛను మంజూరు చేసి, సీనియర్ జర్నలిస్టులను ఆదుకో వాలి. ప్రస్తుత వెటరన్ జర్నలి స్టులు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆరోగ్య సమస్యలు భవిష్యత్తులో తాము ఎదుర్కోకుం డా ఉండాలంటే, అన్ని జర్నలిస్ట్ సంఘాలు సమిష్టి భాగస్వాములై, ఉద్యమ స్ఫూర్తితో కదందొ క్కాలని కోరు కుంటూ సీనియర్ జర్నలిస్ట్ లు



# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**చెత్త సేకరణ పై వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ కు ప్రజలు స్పందించాలి**

**పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్**






**హోళగుంద,మే 19, ప్రజా జ్యోతి న్యూస్ –** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉందామని గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ అన్నారు.చెత్త సేకరణ పై వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ కు ప్రజలు స్పందించి తమ అభిప్రాయాలు తెలపాలని అన్నారు.ఇందులో భాగంగా ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినప్పుడు గ్రామంలో చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 1. నొక్కాలని, వారంలో కనీసం రెండు,మూడు రోజులు చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు 1 నొక్కి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే రోగాల బారి నుండి దూరంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు.ప్రజలు తమ ఇంటి ఆవరణం చెత్త పడేయకుండా పంచాయతీకి చెందిన చెత్త బండిలో చెత్తను వేయాలని అన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్త,నీరు నిల్వ ఉంటే దోమల వ్యాప్తి పెరిగి వ్యాధులకు కారణమవుతాయని, మురుగునీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే పంచాయతీ అధికారులను సంప్రదించాలని వెంటనే పారిశుధ్య సిబ్బందితో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల ఉండాలని అన్నారు.

# ప్రజలకు సేవ చేయడమే తమ బాధ్యత





**–ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు**

**–పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు**

**బుట్టాయగూడెం మే19(ప్రజాజ్యోతి):–** ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుండి వచ్చే ప్రతి వినతిని బాధ్యతగా స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం బుట్టాయగూడెం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బాలరాజు ప్రజల నుండి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించారు.జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలరాజు ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా తెలుసుకుంటూ సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తక్షణ పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా భూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు, తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మత్తులు, విద్యుత్ సమస్యలు, ఉపాధి హామీ పనులు, వైద్య సేవలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రజల నమ్మకంతోనే తాము ప్రజాప్రతినిధులుగా ఉన్నామని, ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యత అని అన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదికపై వారి సమస్యలను స్వీకరించి పరిష్కరించాలనే ఉద్దేశంతో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారులు ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా స్పందనతో వ్యవహరించాలని, ప్రతి వినతిపై నిర్దిష్ట గడువులో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గ్రామీణ రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, వైద్య సేవల మెరుగుదల, విద్యా రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జనవాణి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ రాములు నాయక్, తహశీల్దార్ రాధాకృష్ణ,పలు శాఖల అధికారులు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, మండల అధ్యక్షుడు బుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, టిడిపి నాయకులు కృష్ణమోహన్, కరాటం సునీల్, మారిశెట్టి అనిల్, కొప్పుల రాజేష్, పూనెం రాజా, తీగల గోపాలకృష్ణ, త్రుష్టి వెంకటేష్, సింగంశెట్టి మనోహర్, పద్మరాజు, నాగు, ఏలేటి ఏడుకొండలు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఐ వి. కృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

**తోటపల్లిలో దొంగతనాల అదుపునకు చర్యలు చేపట్టాలి**

**గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని వినతి**

**కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు విజ్ఞప్తి**



**ఎటపాక, మే 19 (ప్రజాజ్యోతి):** ఎటపాక సర్కిల్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వి. కృష్ణను జనసేన పార్టీ మండల నాయకులు మంగళవారం సీఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణకు జనసేన నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై సీఐతో ప్రత్యేకంగా చర్చించారు. ముఖ్యంగా తోటపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో జరుగుతున్న వరుస దొంగతనాలను అరికట్టాలని, మండలంలో గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపి యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు. అదేవిధంగా మండల పరిధిలోని ప్రధాన కూడళ్లలో భద్రత నిమిత్తం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.జనసేన నాయకులు విన్నవించిన సమస్యలపై సీఐ వి. కృష్ణ సానుకూలంగా స్పందించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చూస్తామని, తోటపల్లి దొంగతనాలపై నిఘా పెంచి, సీసీ కెమెరాల ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్, సీనియర్ నాయకులు బొడ్డు ఆనంద్, ఉపాధ్యక్షులు మొలా సతీష్, ఎడ్ల లోకేశ్, యువజన అధ్యక్షుడు కొమ్ము వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రాపోలు కుమార్, కార్యదర్శి కార్తీక్, నందిగామ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకన్నబాబు, గుండాల గ్రామ కమిటీ అధ్యక్షుడు రామ్ తేజ, ఎడ్ల సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడపొద్దని హెచ్చరిక



**మే 19 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం.** మైలవరం మండలం లో పై అధికారుల ఆదేశాల మేరకు మైలవరం సీఐభాస్కర్ రెడ్డి , ఎస్ఐ శ్యామ్ సుందర్ రెడ్డి కరమలవారిపల్లి క్రాస్ రోడ్డులో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారుల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, హెల్మెట్ వినియోగం తదితర అంశాలను పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ, ఎస్ఐ ప్రజలకు అవగాహన కల్పించారు.

## గాలి దుమారానికి ఇల్లు కోల్పోయిన బాధితురాలికి అండగా 'జమాల్ ఖాన్'




**ఎటపాక, మే 19 (ప్రజాజ్యోతి):** ఇటీవల గాలి దుమారంతో ఇల్లు కూలిపోయి ఇబ్బందులు పడుతున్న నందిగామ గ్రామానికి చెందిన షేక్ బుసురన్ అనే పేద మహిళకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, టిడిపి చింతూరు మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ అండగా నిలిచారు. బాధితురాలి పరిస్థితి తెలుసుకున్న వెంటనే ట్రస్ట్ తరపున ఇంటి నిర్మాణానికి అవసరమైన కప్పు రేకులు, ఇనుప పైపులను మంగళవారం స్వయంగా వారి గ్రామానికి వెళ్లి అందజేశారు. ప్రకృతి వైపరీత్యాలతో బాధపడుతున్న పేదలను ఆదుకోవడం తమ బాధ్యత అని ఆయన తెలిపారు. జమాల్ ఖాన్ అందించిన సహాయానికి బాధితురాలు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల టీడీపీ అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, మార్కెట్ కమిటీ సభ్యులు సల్మాన్ రాజు, ట్రస్ట్ సభ్యులు రసూల్, బాబు భాయ్, రఫీ, స్థానిక పెద్దలు, పార్టీ ముఖ్య నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన జాయింట్ కలెక్టర్ శ్రీ.సూరజ్ ధనుంజయ్



**నంద్యాల:మే=19 ప్రజాజ్యోతి** నంద్యాల కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో మంగ్లవారం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన జాయింట్ కలెక్టర్ శ్రీ సూరజ్ ధనుంజయ్. ఈ సందర్భంగా జిల్లా అధికారుల సమక్షంలో బాధ్యతలు చేపట్టిన ఆయనకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానం, శాఖల వారీ పరిపాలనా అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ ప్రజలకు పారదర్శక, సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను సూచించిన జాయింట్ కలెక్టర్.

## ఎటపాక నూతన సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఎం నాయకులు




**ఎటపాక, మే 19 (ప్రజాజ్యోతి):** ఎటపాక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వి. కృష్ణను మంగళవారం సిపిఎం ఎటపాక మండల నాయకత్వం మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా ఆయనకు మండల కమిటీ తరఫున నాయకులు హృదయపూర్వక స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మండలంలోని పలు ప్రజాసమస్యలు, శాంతిభద్రతల అంశాలపై నాయకులు సీఐతో చర్చించారు. ఏజెన్సీ ప్రాంతమైన ఎటపాక మండలంలో గంజాయి, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గిరిజన, గిరిజనేతర ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రక్షణ కల్పించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ యంత్రాంగానికి సిపిఎం ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. నాయకుల వినతిపై సీఐ సానుకూలంగా స్పందించారు. మండలంలో చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేస్తామని, ముఖ్యంగా మహిళలు, బలహీన వర్గాల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు.శాంతిభద్రతల కాపాడటంలో ప్రజలు, ప్రజాసంఘాలు పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయిస్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీలకు ఏప్రిల్ నెల వేతనాలు మే 19 జరుగుతున్న నేటికీ జీతాలు చెల్లించలేదు

కార్మికుల గోడు పట్టించుకోని సివిల్ సప్లయిస్ అధికారులు

పనులు మాత్రం ఫుల్ వేతనాలు చెల్లింపులో అలసత్వం

మొదటి వారంలోనే వేతనాలు చెల్లించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



**మదనపల్లె మే 19 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలోని సివిల్ సప్లయిస్ పాయింట్లలో బియ్యం ఇతర నిత్యావసర వస్తువుల లోడింగ్ అన్ లోడింగ్ చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని,అయితే, ఏప్రిల్ నెలకు సంబంధించిన వేతనాలు మే నెల 19 జరుగుతున్న నేటికీ చెల్లించకపోవడం ఆందోళన కలిగించే విషయమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు.హమాలీలకు మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కు ఏఐటీయూసీ నాయకులు,హమాలీలు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ హమాలీ పనినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న హమాలీలకు నెల నెలా జీతాలు ఆలస్యం కావడం వల్ల కుటుంబ పోషణ, పిల్లలు చదువులు, ఇంటి అద్దెలు, మహిళా గ్రూపులకు చెల్లింపులు నిత్యావసర ఖర్చులు నిర్వహించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రతి నెలా సమయానికి జీతాలు చెల్లించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జీతాలు విషయమై జిల్లా డిఎం రాష్ట్ర స్థాయిలో ఆలశ్యం జరుగుతున్నదని, రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లా స్థాయి అధికారులపై ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ మద్యలో జిల్లాలో పనిచేస్తున్న హమాలీలు సకాలంలో జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అందువల్ల, సివిల్ సప్లయిస్ హమాలీలకు పెండింగ్‌లో ఉన్న ఏప్రిల్ నెల వేతనాలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే భవిష్యత్తులో ప్రతి నెల మొదటి వారంలోనే జీతాలు చెల్లించే విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దేవా, గజపతి,హమాలీలు సురేష్ బాబు,ఆనంద ,వీరాంజనేయులు ముభారక్, రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీ బిడ్డ అద్భుత ప్రతిభ!..

అదరగొట్టిన ఆదివాసీ బాలిక రెజ్లర్లు!..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున సోములగూడెంఆశ్రమ

పాఠశాల రెజ్లర్లుఅద్భుత ప్రదర్శన!..






**వి.ఆర్.పురం, మే19(ప్రజాజ్యోతిప్రతినిధి)ఆదివాసీ** బిడ్డ అద్భుత ప్రతిభ,వివరాలు ఇలా!పోలవ రంజిల్లారంపచోడవరం నియోజకవర్గం,వరరామచంద్రాపురం,మండలం సోములగూడెం గ్రామంలో ప్రభుత్వగిరిజన సంక్షేమ ఆశ్రమబాలికొన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థినిలు మడకం సురేఖ, 33 కేజీల,బంధం సరిత,36కేజీల,అండర్ 15 విభాగాలలో,కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో,ఈనెల16,17 తేదీలలో జాతీయ స్థాయి సౌత్ ఇండియా రెజ్లింగ్ ఛాంపియన్షిప్ 2026 పోటీలకుహాజరై,మడకం సురేఖ,అద్భుత ప్రదర్శన కనబరిచి 33కేజీల విభాగంలో మొదటతెలంగాణ,తరువాత కేరళ,తమిళనాడు రాష్ట్రలతో పోటీపడి విజేతగా నిలిచి ఫైనల్ లో కర్ణాటక రాష్ట్రంతో స్వర్ణ పతకం కోసం పోటీపడి కాంస్యంపతకం సొంతంచేసుకున్న సురేఖ.తదుపరి బంధం సరిత,36 కేజీల విభాగంలో మొదట కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రలతో పోటీపడి సెమీఫైనల్ చేరుకొని కేరళచేతిలో ఓడిపోయి,రజత పతకాన్ని కైవసం చేసుకుంది.ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలికల విభాగంలో మూడవ స్థానం సాధించారని పేర్కొన్నారు,సౌత్ ఇండియా రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో సోములగూడెం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకి,మంచి పేరు ప్రతిష్ఠలు,తెచ్చుకునందుకు రెజ్లర్లు మరియు పి.డి శివకుమార్, కి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పండా సునీత,మరియు పాఠశాల సిబ్బంది,గ్రామస్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

# పచ్చి రొట్ట విత్తనాలను పంపిణీ చేసిన కూటమి నాయకులు



**ప్రజాజ్యోతిరిపోర్టర్:-యం. నరేష్. పాతపట్నం** మండలంలో రైతు సేవా కేంద్రాల పరిధిలోని పాతపట్నం రైతులకు కూటమి నాయకులు పాల్గొని పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది మండలంలోని 18 రైతు సేవా కేంద్రాల పరిధిలో 12 క్వింటాళ్లు జీలుగ,7.5 కట్టెజ నుము విత్తనాలు అందుబాటులో ఉన్నట్లుగా తెలిపారు అదే విధంగా 10 కేజీల జీలుగ పూర్తి ధర 1600 కాగా సబ్సిడీ 800 రూపా యలు పోను రైతు 800 రూపాయలు చెల్లించుకోవాలని 10 కేజీల కట్టె జనుము ధర 1540 రూపాయలు కాగా సబ్సిడీ 770రూపాయలు పోను రైతు 770 రూపా యలు చెల్లించుకోవాలని , ఈ అవకాశాన్ని రైతులు వినియోగిం చుకో వాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పైల బాబ్జి పాతపట్నం టౌన్ టిడిపి అధ్యక్షులు సైలాడ సతీష్ మరియు పాతపట్నం నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసి , సరాళి శంకర్ , డోలా కుమార్ రైతులు కోరుకొండ శంకర్ ధర్మారావు శ్రీను అమ్మ రావు గ్రామ వ్యవసాయ సహాయకురాలు సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం తగ్గించుడానికి ఏకైక మార్గం పి ఎం డి యస్



జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట మోహన్

**రామాపురం మే 19 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం లో చిట్లూరు గ్రామపంచాయతీ నందు కరువు నివారణ మోడల్స్ ను పరిశీలించి ప్రతి ఒక రైతు కూడా ఈ విధంగా మోడల్స్ వేసుకోవాలని తెలియజేశారు. ముఖ్యంగా డి ఆర్పియమ్ మోడల్స్, హాఫ్ మూన్ మోడల్స్, పిఎండిఎస్ మోడల్స్ పరిశీలించి ఎక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుంటే పంటలు వేయడం వల్ల భూమిని 365 రోజులు కప్పి ఉంచడంతోపాటు ఈ పంటలన్నీ పశుగ్రాసంగానూ మరియు రైతుకు ఆదాయం కూడా వస్తుందని తెలియజేశారు. అలాగే మామిడి కోతలు పూర్తి కాగానే పీఎండిఎస్ వేసుకోవాలని తెలియజేశారు. పిఎండిఎస్ కిట్స్ ఒక ఎకరానికి 30 కేజీలు చొప్పున వేసుకోవాలని ఈ కిట్లకు సంబంధించి బిఆర్సి సెంటర్స్ మరియు ఏపీ సి న్ యఫ్ సిబ్బది ద్వారా పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్యాడర్స్ రైతులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు లేని గ్రామంగా 'గజ్జహాళ్ళి'ని తీర్చిదిద్దుదాం

సీఆర్‌పీఎఫ్ మండల అధ్యక్షుడు కెంచప్ప



**హోళగుంద, మే 19, ప్రజా జ్యోతి న్యూస్ –** బాల్య వివాహాల వల్ల ఆడపిల్లల భవిష్యత్తు, ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటాయని, గజ్జహళ్ళి గ్రామంలో ఇకపై ఎలాంటి బాల్య వివాహాలు జరగనివ్వబోమని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సి ఆర్ పి ఎఫ్) మండల అధ్యక్షులు కెంచప్ప స్పష్టం చేశారు. సోమవారం గజ్జహళ్ళి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో "చిన్నారులకు బాల్య వివాహాలు చేయకూడదు" అనే ముఖ్య ఉద్దేశంతో ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మండల అధ్యక్షులు కెంచప్పతో పాటు, ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా నబీ రసూల్, ప్రముఖ నాయకులు దస్తగిరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనకు, బాలల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని స్థానిక ప్రజలు, మహిళలు, యువతతో కలిసి నాయకులు ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు.సభలో నాయకులు మాట్లాడుతూ.. చట్టప్రకారం బాల్య వివాహాలు చేయడం నేరమని హెచ్చరించారు. "పిల్లల రక్షణే సమాజ రక్షణ, ప్రతి చిన్నారికి విద్య, ఆరోగ్యం, భద్రత కల్పించినప్పుడే గ్రామం నిజమైన అభివృద్ధి సాధిస్తుందనీ,గ్రామ ప్రజలంతా బాధ్యతగా వ్యవహరించి పిల్లల హక్కులను గౌరవించాలి" అని పిలుపునిచ్చారు.ఈ అవగాహన సదస్సులో వీఆర్వో ప్రహ్లాద్, మహిళా పోలీస్, పాఠశాల ఉపాధ్యాయులు కర్లింగ్, ఎం.వి ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ నాయక్, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామానికి చెందిన యువతీ,యువకులు మరియు గజ్జహళ్ళి గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం

-- గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం మే 19 ప్రజా జ్యోతి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన కొన్ని కుటుంబాల్లో గడికోట కుటుంబం ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉంది. ప్రజలతో మమేకమై, సేవా భావంతో రాజకీయాలు చేయడం ఆ కుటుంబానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. అధికారాన్ని లక్ష్యంగా కాకుండా, ప్రజల నమ్మకాన్ని ప్రధానంగా భావిస్తూ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించడం గడికోట కుటుంబం ప్రత్యేకతగా చెప్పబడుతుంది. రాయలసీమ రాజకీయాల్లో గడికోట కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా ప్రభావాన్ని చూపుతోంది. ముఖ్యంగా రాయచోటి ప్రాంతంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు ప్రజలకు చేరువైన నాయకుడిగా ఎదిగారు. వైఎస్సార్ ఆశయాలను గుండెల్లో పెట్టుకుని ముందుకు సాగిన ఆయన, ఆ కుటుంబంతో ఆత్మీయ అనుబంధాన్ని కొనసాగించిన నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం రాష్ట్ర రాజకీయాలు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులను ఎదుర్కొన్నాయి. ఆ సమయంలో అనేక రాజకీయ మార్పులు చోటు చేసుకున్నప్పటికీ, గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి వెంట నిలబడ్డారు. అధికార పదవుల కంటే నమ్మకానికి, రాజకీయ లాభాల కంటే ఆత్మీయతకు ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. రాయలసీమ ప్రజల్లో "గడికోట శ్రీకాంత్ రెడ్డి లాంటి నాయకులు జగన్ గారితో ఉన్నంత వరకు వైఎస్సార్ ఆశయాలను ఎవ్వరూ ఆపలేరు" అనే అభిప్రాయం బలంగా వినిపించేది. పార్టీ కష్టకాలంలో కూడా వెనక్కి తగ్గకుండా ప్రజల మధ్యే ఉండి నాయకత్వానికి అండగా నిలవడం ఆయన రాజకీయ జీవితంలో ఒక ముఖ్యమైన అధ్యాయంగా నిలిచింది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం, రాజకీయాల్లో విలువలను కాపాడడం వంటి లక్షణాలు గడికోట శ్రీకాంత్ రెడ్డి గారిని ఇతర నాయకుల నుంచి ప్రత్యేకంగా నిలబెట్టాయి. అందుకే ఆయన నేటికీ నిబద్ధతకు, విశ్వస నీయతకు ప్రతీకగా అబి ,మానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదిం చుకున్నారు.




# రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సెలింగ్



**మే 19 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** జమ్మలమడుగు రూరల్ సీఐభాస్కర్ రెడ్డి తో కలిసి మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఎస్ఐ శ్యామ్ సుందర్ రెడ్డి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ షీటర్లను పిలిపించి భవిష్యత్తులో ఎలాంటి నేర కార్యకలాపాలకు పాల్పడకూడదని కఠినంగా హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతలు కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు. అలాగే కుటుంబ సభ్యులతో కలిసి సక్రమంగా జీవనం సాగించాలని, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని తెలిపారు.

# పంచాయతీరాజ్ శాఖను మరింత పారదర్శకంగా తీర్చిదిద్దుదాం

**నంద్యాల:మే=19 ప్రజాజ్యోతి** స్వచ్ఛ రథం తరహాలోనే గ్రీన్ షాప్ విధానం ప్రజల్లోకి తీసుకువెళ్లండి. రోడ్ల పురోగతి తెలిసేలా ప్రత్యేక డ్యాష్ బోర్డు. స్వమిత్వ కార్యక్రమంలో రెవెన్యూ, సర్వే శాఖలతో సమన్వయం అవసరం పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ స్థానిక సంస్థలు చేసే అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ప్రజలకు తెలియాలి. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక పబ్లిక్ డాష్ బోర్డును తయారు చేయండి. దీనిలో రాష్ట్రంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణం, సంబంధిత అభివృద్ధి పనులు, అలాగే రోడ్ల పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే వెసులుబాటు ప్రతి ఒక్కరికి కల్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ 2025–26 ఆర్థిక సంవత్సరానికి స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ విధానంతో పారదర్శకంగా పన్నులు వసూళ్లు చేసిందని చెప్పారు. పంచాయతీలు ఆదాయ వనరులు మరింత పెంచుకొని ముందుకు సాగాలని, ఇదే రీతిలో సమష్టి కృషిని కొనసాగించి వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ ఆ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులతో సోమవారం క్యాంపు కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇటీవల పంచాయతీరాజ్ శాఖ ప్రగతిపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "శాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటులో భాగంగా తీసుకొచ్చిన స్వచ్ఛరథాల విధానం మంచి ఫలితాలను ఇస్తోంది. స్వచ్ఛందంగా ప్రజలు రథాల వద్దకు వచ్చి పొడి వ్యర్థాలను ఇచ్చి, నిత్యావసరాలను తీసుకెళ్లడం బాగుంది. దీన్ని ప్రతి నియోజకవర్గంలోనూ అమలు చేస్తున్నాం. ఈ విధానాన్ని మరింత విస్తరించేలా ఆలోచన చేయండి. దీంతోపాటు గ్రీన్ షాప్ పేరుతో తిరుపతి



జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొచ్చిన విధానాన్ని మరింత విస్తరించి, రాష్ట్రమంతటా అమలు చేయాలి. స్వచ్ఛరథాల ద్వారా ఏప్రిల్ నెలలో 18.86 లక్షల కేజీల చెత్తను సేకరించాం. ఆ వ్యర్థాల విలువ రూ. 3 కోట్ల వరకు ఉంటుంది. గ్రీన్ షాపులను ఇదే స్ఫూర్తితో ప్రజలకు దగ్గర చేయాలి. పొడి వ్యర్థాలను గ్రీన్ షాపుల్లో ఇస్తే, ప్రజలు నిత్యావసరాలను తీసుకెళ్లొచ్చని విస్తృత ప్రచారం కల్పించండి. తద్వారా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచండి రోడ్లు పూర్తి చేయడానికి నిర్దుష్ట సమయం పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులు నిర్దుష్ట సమయంలో నాణ్యతతో పూర్తయ్యేలా చూడండి. రోడ్ల నిర్మాణం, పనుల పురోగతి ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ప్రత్యేకమైన డ్యాష్ బోర్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి. రోడ్ల నిర్మాణ పనులను అధికారులు బాధ్యతగా తీసుకోవాలి. ప్రతి పని మొదలుపెట్టే ముందు కచ్చితంగా ఎప్పటిలోగా పూర్తి చేస్తామనేది సమయం పెట్టుకోండి. ప్రజల వినతుల ద్వారా వచ్చే ప్రతి రోడ్డు పని చక్కగా జరగాలి. ప్రజలకు శాఖ తరఫు నుంచి పూర్తి జవాబుదారీ తనం కనిపించాలి. రోడ్ల విషయంలో నాణ్యతకు పెద్దపీట వేయాలి. నిరంతరం క్షేత్రస్థాయి పరిశీలనలు ఉంటేనే రోడ్ల పరిస్థితి అర్థం అవుతుంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలి" అని చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కాంతిలాల్ దండే, పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ కృష్ణతేజ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో!..







**దేశ భవిష్యత్తును కాపాడుకుందాం!..**

**ఆయన వర్ధంతి సభలో సున్నం రాజులు!..**

**వి.ఆర్.పురం మే19(ప్రజాజ్యోతి ప్రతినిధి)** అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆలోచన విధానం,ఈదేశ భవిష్యత్తుకు అవసరమని, ఆయన జీవితం నేటియువతకు ఆదర్శమని,ఆయన స్ఫూర్తితో పని చేద్దామని,సి.పి.ఎం,పార్టీ జిల్లా నాయకులు సున్నం రాజులు,పిలుపునిచ్చారు. మంగళవారం,ఆయన వర్ధంతిని పురస్కరించుకుని,ఆయన వర్ధంతి సందర్భంగా ముందుగా వి.ఆర్.పురంలో ఉన్నటువంటి ఆయన స్తూపంవద్ద పార్టీ కార్యకర్తలు అభిమానులు చేరుకుని, జోహార్, సుందరయ్య, సాధిస్తాం మీఆశయాలు,సాధిద్దాం అంటూ నినాదాలు చేశారు.పార్టీ సీనియర్ నాయకులు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సోయం.చినబాబు,జెండా ఆవిష్కరణ చేసారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం చిన్న మట్టపల్లి ఎం.పి.టి.సి, పూనెం ప్రదీప్ కుమార్,అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా,జిల్లా నాయకులు సున్నం రాజులు,మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక పాత్రసుందరయ్యదని,అంతేకాకుండా ఆనాడు కులవివక్షతను రూపుమాపి ప్రజలందరితో ఎలాకలిసి బ్రతకాలో సుందరయ్య నేర్పించారని,సూచించారని గుర్తు చేశారు. వ్యవసాయ కార్మికులకు జరిగే అన్యాయాన్ని ప్రశ్నిస్తూ వ్యవసాయ కార్మికులందరికీ దోపిడీకి వ్యతిరేకంగా వర్గపోరాటాలు ఎలానడపాలి అనేది ప్రజలకు నేర్పించారని,చెప్పారు. మూఢనమ్మకాలు వదిలి శాస్త్రీయ వైద్యంకోసం ఆసుపత్రికి వెళ్లాలని ప్రజలకు నేర్పిన మహామేధావని ఆయన చెప్పారు. అదేవిధంగా శాసనసభ,పార్లమెంట్ నేతలు ప్రజలకుజవాబుదారితనంగా, నిరాడంబరంగా ఎలాఉండాలో సైకిల్ పై పార్లమెంటుకువచ్చి పార్లమెంట్ లో మాట్లాడిచూపించిన మహా నాయకుడని,ఆయన పేర్కొన్నారు. ఈరోజు ఈదేశంలో ఏర్పడ్డ నిరుద్యోగం, ప్రజల ఆర్థికఅసమానతలను రూపుమాపాలంటే సుంద రయ్య ఆలోచనవిధానం అవసరమని, నేటియువతకు ఆయన జీవితం ఒక ఆదర్శమని, స్ఫూర్తిదాయకమని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు కారం సుందరయ్య,పంకు సత్తిబాబు, ఎం.పీ.పీ కారం లక్ష్మి,పార్టీ మండల నాయకులు గుండెపుడి లక్ష్మణరావు తుర్రం బాబురావు, పోడియం శ్రీరామ్మూర్తి,కుంజ నాగిరెడ్డి,ఆసు లక్ష్మయ్య, కారం సత్తిబాబు,వడ్లది రమేష్,కమ్మ చిచ్చు సత్యనారాయణ,సి.హెచ్ సుబ్బారావు,సోడి రమాదేవి, సున్నం భద్రమ్మ,ఆత్మకూరి కాంతారావు,పండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదపుటంచున ప్రయాణం...!





**శిథిలావస్థలో హొళగుంద ఎల్లెల్సీ వంతెన పిల్లర్లు**

**భయాందోళనలకు గురవుతున్న ప్రయాణికులు**

**హొళగుంద, మే 19, ప్రజా జ్యోతి న్యూస్ –** తుంగభద్ర దిగువ కాలువ ఎల్ ఎల్ సి పై నిర్మించిన చారిత్రక వంతెన ప్రస్తుతం మృత్యుపాశంలా మారింది. హొళగుంద మండలంలోని కీలకమైన బళ్లారి రోడ్డుపై ఉన్న ఈ వంతెన యొక్క పిల్లర్లు కింది భాగంలో పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.వంతెనకు ఆధారంగా ఉన్న పిల్లర్ల రాళ్లు ఒక్కొక్కటిగా ఊడిపోతున్నాయి. పునాదులు బలహీనపడటంతో వంతెన ఏ క్షణమైనా కూలిపోయేలా ఉంది.వంతెన శిథిలావస్థకు చేరడంతో వంతెనపై వాహనాలు వెళ్తున్న సమయంలో శబ్దాలు వినిపిస్తుండటం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.ఈ వంతెనను 1947లో నిర్మించారు. దాదాపు ఎనిమిది దశాబ్దాల కాలం పూర్తి కావస్తుండడంతో దీని కాలపరిమితి ముగిసిందని నిపుణులు భావిస్తున్నారు.ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ మార్గంలో పెను ప్రమాదం జరగకముందే అధికారులు మేల్కోవాలని స్థానికులు కోరుతున్నారు.ఈ పాత వంతెన స్థానంలో రెండు లైన్ల కొత్త వంతెనను తక్షణమే నిర్మించాలని,టీబీ బోర్డు అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని హొళగుంద గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## తిరుమలకు 70 మంది భక్తుల పాదయాత్ర ప్రారంభం

**ఉప్పలపాడులో ప్రత్యేక పూజలతో శ్రీకారం**

**వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తుల తిరుమల యాత్ర**

**గోవింద నామస్మరణలతో తిరుమల బాట పట్టిన భక్తులు**



**మే 19 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** శ్రీవారి దర్శనం కోసం తలమచిపట్నం గ్రామానికి చెందిన భక్తులు భారీ సంఖ్యలో తిరుమల పాదయాత్రను భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. గ్రామానికి చెందిన వినయ్ కుమార్ రెడ్డి వారి భార్య హిమబిందు ఆధ్వర్యంలో సుమారు 70 మంది భక్తులు ఈ పవిత్ర యాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర ప్రారంభానికి ముందు ఉప్పలపాడు గ్రామంలోని ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్ అయ్య వేదమంత్రోచ్చారణల మధ్య భక్తులకు తీర్థప్రసాదాలు అందించి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం భక్తులు "గోవింద.. గోవింద" నామస్మరణలతో తిరుమల వైపు పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తి భావంతో తిరుమలకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. యాత్రలో పాల్గొనే భక్తులందరికీ తగిన ఏర్పాట్లు చేసి, మార్గమధ్యంలో ఆహారం, త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పాదయాత్ర ప్రారంభోత్సవంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తుల ఉత్సాహం, ఆధ్యాత్మిక వాతావరణంతో ఉప్పలపాడు గ్రామ పరిసరాలు భక్తిరసమయంగా మారాయి.

## పాలకొల్లు ప్రజలకు పూర్తి స్థాయిలో త్రాగు నీరు అందించండి.

**మున్సిపల్ కమీషనర్ కు వైసీపీ నాయకుల వినతిపత్రం.**



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్. కొట్టి రామం. మే 19.** పాలకొల్లు పట్టణంలో, మంచినీటి కొరతను నిరసిస్తూ, పాలకొల్లు ప్రజలకు పూర్తి స్థాయిలో త్రాగు నీరు అందించాలని కోరుతూ నియోజకవర్గం వైసీపీ నాయకులు మంగళవారం మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో వారు మాట్లాడుతూ పాలకొల్లు ప్రజలకు పూర్తి స్థాయిలో మంచి నీరు అందించేలా చూడాలని మున్సిపల్ కమీషనర్ ను కోరామని తెలిపారు. వినతి పత్రం అందచేసిన వారిలో మాజీ ఎమ్మెల్సీమేకా శేషుబాబు పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జి. గుడాల గోపి పాలకొల్లు నియోజకవర్గ పరిశీలకులు పెరిచర్ల విజయ నర్సింహా రాజు జడ్పీటీసీ నడపన గోవింద రాజుల నాయుడు వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు గుణ్ణంబాబు చెల్లెం ఆనంద్ ప్రకాష్ యడ్ల తాతాజీ. కోరాడ శ్రీనివాస్ ఉచ్చుల స్టాలిన్ కర్రా జయసరిత మద్దా చంద్రకళ పెచ్చేటి విమల మామిడిశెట్టి చిట్టిబాబు జోగాడ ఉమామహేశ్వరరావు వీరామల్లికార్జుడు గవర బుజ్జి కాసాని కేశవరావు,గుమ్మాపు పెద్దిరాజు జోగి వెంకటేశ్వర రావు మైలాబత్తుల మైకేల్ రాజు వైస్సార్సీపీ పట్టణ, గ్రామ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ సిబ్బంది వైద్య పరీక్షలను చేయించుకోవాలి

**డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి**

**ప్రజా జ్యోతి, చెన్నూరు, మే 19** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి అన్నారు . అత్తపోటు దినోత్సవం సందర్భంగా మంగళవారం విద్యాశాఖ, మండల రెవెన్యూ శాఖల అధికారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక కేంద్రం అధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. మంచి ఆహారము, మంచి అలవాట్లు, ఉదయం వాకింగ్ వంటి రక్తపోటు నియంత్రించుకోవచ్చని అన్నారు. మంగళవారం తాసిల్దార్ విజయ్ కుమారి., మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి కి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ నియంత్రణ పరీక్షలు చేయించుకోవాలని మీ ఆరోగ్యం మీ చేతులను అన్నారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు అంగన్వాడి సిబ్బంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## రెండు రోజులుగాఅనంతగిరి బంకులో పెట్రోల్.డీజిల్ కొరత.




**అనంతగిరిమండలం. మే 19. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి మండల కేంద్రంలో ఉన్న హిందుస్థాన్ పెట్రోలియం బంకులో రెండు రోజులుగా పెట్రోల. డీజిల్ అందుబాటులో లేక వాహన చొధకులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ మధ్యకాలంలో అనంతగిరి బంకులో తరచు పెట్రోల్ డీజిల్ కొరతఏర్పడుతుంది. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ధరల పెంపుపై వైసీపీకి మాట్లాడే హక్కు లేదు

**రాజకీయ ఉనికి కోసం వైసీపీ ధర్నాలు**

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప**

**మే 19 జమ్మలమడుగు టౌన్ (ప్రజా జ్యోతి న్యూస్)** 2019 నుంచి 2024 వరకు మీ అధికారంలో దాదాపు పదిసార్లు కరెంటు చార్జీలు, పెట్రోల్ ధరలను పెంచి ప్రజలను బాదిన మీకు, ఈరోజు ధరల గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిది అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప ప్రశ్నించారు. మంగళవారం జమ్మలమడుగు టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కంపెనీలు పెంచిన 3.29పైసల రూపాయల ధరలు మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో కూడా వర్తించాయని, దీనికి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. కేవలం తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే వైఎస్సార్‌సీపీ నాయకులు, నియోజకవర్గాల్లోని లోకల్ లీడర్లు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, ర్యాలీలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేనిపోని విషయాలపై రాస్తారోకోలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని బిర్రు గుర్రప్ప విమర్శించారు. చంద్రబాబు దూరదృష్టితోనే రాష్ట్ర ప్రగతి. ప్రస్తుతం దేశమంతా ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన దూర దృష్టితో, మేధస్సుతో రాష్ట్రంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా పాలనను ముందుకు తీసుకెళుతున్నారని బిర్రు గుర్రప్ప కొనియాడారు ఇటీవలి ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి తగిన తీర్పు ఇచ్చి పక్కన పెట్టినా సరే, ఆ పార్టీ నాయకుల్లో మార్పు రాలేదని సంతోష్ ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఇటువంటి పనికిరాని, అర్థరహితమైన ఆరోపణలు




చేయడం మానుకోవాలని, లేదంటే ప్రజలు మరోసారి 'ఛీ' కొట్టే పరిస్థితి తెచ్చుకుంటారని ఆయన హెచ్చరించారు.

## ప్రపంచ రక్తపోటు దినోత్సవం



కాట్రేనికోన ప్రజాజ్యోతి డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం ప్రపంచ రక్తపోటు దినోత్సవం లో భాగంగా మే 17 వ తేదీన ప్రపంచ రక్తపోటు వరసకోత్సవములు భాగంగా కాట్రేనికోన పోలీస్ స్టేషన్ నందు కాట్రేనికోన సబ్ ఇన్స్పెక్టర్ యస్ ఐ అవినాష్ కి మరియు సిబ్బందికి అలాగే స్టేషన్కు వచ్చే వారికి రక్తపోటు నిర్ధారణ పరీక్షలు మరియు షుగర్ నిర్ధారణ పరీక్షలు సుమారు 50 మందికి చేశారు ఈ కార్యక్రమం లో కాట్రేనికోన వైద్య అధికారి ఎం లికిత పర్యవేక్షణలో పరీక్షలు చేయడం జరిగినది. వైద్య అధికారి ఎం లిఖిత మాట్లాడుతూ రక్తపోటు నివారణకు తీసుకోవలసిన చర్యలు మరియు ప్రతిరోజు శారీరక వ్యాయామం మరియు ఆహార నియమావళి కోసం వివరించారు ఈ కార్యక్రమంలో ప్రత్యూష, శ్రీలక్ష్మి, ఆశా వర్కర్లు, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాగ్రత్తలను పాటిస్తే - వేసవిలో ఆనందంగా గడిపేయవచ్చు

**డిప్యూటీ సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (ప్రజా జ్యోతి)** వేసవిలో జాగ్రత్తలను పాటిస్తే ఆనందంగా గడిపేయవచ్చని, డిప్యూటీ సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ అన్నారు. బద్వేల్ మండలంలోని బయనపల్లెలో మంగళవారం లార్వా, ఫీవర్ ,డయేరియా కేసులపై వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి సెంటర్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ, రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున, ఉదయం 10 గంటలలోపు సాయంత్రం ఐదు గంటల తర్వాత బయట పనులను చూసుకోవాలన్నారు. బయటకు పోవలసి వస్తే గొడుగు, తెల్లని నూలు వస్త్రాలు, చలువ అద్దాలను ధరించాలన్నారు. మజ్జిగ, టెంకాయ నీళ్లు, పండ్ల రసాలు, తేలికగా జీర్ణమయ్యే పదార్థాలను తీసుకోవాలన్నారు. కుండలోనున్న మంచినీటిని త్రాగాలన్నారు. ఈ సర్వేలో లార్వా ఉన్న నీటిని పడవేయించామన్నారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను వైద్య సిబ్బంది వద్ద అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మురికి కాలువల వద్ద అప్లేట్ చెల్లించామన్నారు. ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్ లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. నిరంతరం వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ భవాని, వైద్య సిబ్బంది అఖిలభాను, రాజమ్మ, బాలరాణి, ప్రజలు పాల్గొన్నారు.

# డీలర్ లైసెన్స్ సస్పెన్షన్



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మే 19 :** జిల్లా వ్యవసాయ అధికారి హాబీబ్ భాషా ఆధ్వర్యంలో సహాయ సంచాలకులు బుజ్జిబాబు, వ్యవసాయ అధికారి బాలాజీ కలిసి మండలంలోని పెదరావిగూడెం షాప్ నందు తనిఖీలు చేపటారు. 2025 మరియు 2026 సంవత్సరాల ఏప్రిల్ నెలలలో నమోదైన యూరియా విక్రయాల వ్యత్యాసాలను పరిశీలి స్తూ, ఈ క్రమంలో మండలంలోని రమేష్ ఫెర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ దుకాణం రికార్డులను పరిశీలించగా,గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 60 యూరియా బస్తాలు మాత్రమే విక్రయిం చగా, ప్రస్తుత సంవత్సరం అదే నెలలో 1,552 బస్తాల విక్రయాలు ఈ-పాస్ యంత్రంలో నమోదైనట్లు గుర్తించారు. విచారణలో భాగం గా,గత మార్చి నెలలో జరిగిన కొన్ని విక్రయా లను ఏప్రిల్ నెలలో ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయడం వల్ల విక్రయాల సంఖ్య అధికంగా నమోదైనట్లు తేలిందని మండల వ్యవసాయ అధికారి బాలాజీ తెలిపారు. అదేవి ధంగా, ఏప్రిల్ నెలలో విక్రయించిన 580 యూరియా బస్తాలను స్థానిక రైతులు కొందరు పంట సీజన్ అవసరాల కోసం కొనుగోలు చేసి నిల్వ ఉంచినట్లు వారి నివాసాల వద్ద నిర్వహించిన తనిఖీల ద్వారా నిర్ధారించామని తెలిపారు. అధిక పరిమాణంలో యూరియా విక్రయించిన అంశంపై రమేష్ ఫెర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ యాజమాన్యానికి సంజాయిషీ నోటీసు జారీ చేయడంతో పాటు,ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు (ఎఫ్ సి ఓ)1985 నిబంధనలను ఉల్లంఘించినందుకు వారి లైసెన్సును సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాటాడుతూ, రైతులు తమ వాస్తవ అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని,అవసరమైన సీజన్‌లోనే ఎరువులను వినియోగించుకోవాలని సూచించారు. అధిక మొత్తంలో రైతులు భవిష్యత్తులో కూడా యూరియా లేదా డీఏపీ ఎరువులను అనవసరంగా నిల్వ ఉంచినట్లు గుర్తించిన రైతులపై సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకో బడతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం యూరియా మరియు డీఏపీ ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నందున,జిల్లాలోని అన్ని ఎరువుల డీలర్లు ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు, 1985 ప్రకారం మాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు.

## మత్స్య కార్మిక కుటుంబాలను ఆదుకోవడమే


**- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన ధ్యేయం...!!**

**లిటి.డి.పి. రాష్ట్ర కార్యదర్శి అంకేం ఇందిరాప్రియదర్శిని కితాబు...!!**




**జి.కొండూరు :(మే 19,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి. కొండూరులో మంగళ వారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ అంకెం ఇందిరాప్రియదర్శిని ప్రజా జ్యోతి రిపోర్టర్ తో పత్రికా ముఖంగా ట్లాడారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మత్స్య కార్మికులకు ఇచ్చిన వాగ్దానమును నేడు చంద్రబా బు నాయుడు నెల్లూరు జిల్లాలో మత్స్య కార్మిక కుటుంబాలకు 20 వేల రూపాయల చొప్పున కార్మిక కుటుంబ ఖాతాలలో జమ చేయడం శుభపరిణామమన్నారు. చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత వైకాపా ప్రభుత్వ హయాంలో మత్స్య కార్మికులను పట్టించుకోలేదన్నారు. ఆనాడు కేవలం 10 వేల రూపాయలు మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ సంవత్సరం మత్స్యకార్మికుల పథకం కింద రూ. 262 కోట్లకు పైగా నిధులను 1,30,796 కుటుంబాలకు కుటుంబ ప్రయోజనాల కోసం పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తుండడమే కాకుండా - ఎన్నికల హామీ ఇచ్చిన అన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అమలు జరుపుతూ నిజమైన ప్రజానాయకుడిగా రాష్ట్ర ప్రజల గుండెల్లో చంద్రబాబు నాయుడు నిలిచారన్నారు..

## మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలతో మాజీ సర్పంచ్ వెంకటభాస్కరరావు హర్షం...!!




**జి.కొండూరు :(మే 19,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** జి.కొండూరు మండల పరిధిలోని ఆత్కూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మరియు మాజీ ఎం.పి.టి.సి బద్రి వెంకటభాస్కరరావు మంగళవారం ప్రజాజ్యోతి రిపోర్టర్ తో పత్రికా ముఖంగా మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురించి మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేయడం శుభపరిణామం అన్నారు. భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఎంత ఉపయోగపడతాయన్నారు. మద్రాస్ హైకోర్టు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రను అలాగే , ఆయన చేసిన కృషిని పాఠ్యాంశాల్లో ప్రవేశపెట్టాలని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేయడం ఆనందదాయకం అన్నారు. 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రను పొందుపరచాలని మద్రాస్ హైకోర్టు ఆదేశాలు ఇవ్వడం వలన భవిష్యత్ తరాల వారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గొప్పతనం గురించి ప్రతి ఒక్కరికీ తెలుస్తుందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవిత చరిత్రను తెలుసుకోవడం ఎంతో మంచిదని... భారతీయుల ముద్దుబిడ్డ మన అంబేద్కర్ అని మాజీ సర్పంచ్ వెంకటభాస్కరరావు అన్నారు.


## నల్లమట్టి రవాణా అధికారమా అనధికారమా



**తాళ్లపూడి,మే 19,ప్రజాజ్యోతి న్యూస్:** తాళ్లపూడి మండలంలో ఉన్న పలు ఇటుక బట్టీలకు వేరే నియోజకవర్గం నుండి తాళ్లపూడి లో ఉన్న పలు ఇటుక బట్టిలకు నల్ల మట్టిని తరలిస్తున్నారు వీటికి అనుమతులు ఉన్నాయా లేవా అని పలువురు చర్చించుకుంటున్నారు .మట్టి రవాణా పై తహశీల్దార్ లక్ష్మీ లావణ్య మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నల్ల మట్టి బట్టీలకు తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పడకేసిన పారిశుద్ధ్యం





**పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు**

**రోడ్లకు ఇరువైపున మురుగునీరు, చెత్తాచెదారం.**

**చాగలమర్రి , మే 19( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** మండల కేంద్రమైన చాగలమర్రిలో పలు ప్రాంతాలలో పారిశుద్ధ్యం పడకేసింది. ఎన్నిసార్లు పంచాయతీ కార్యదర్శులకు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు విన్నవించిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు మంగళవారం తెలియజేశారు. అధికారులు కేవలం నెలలో ఒకరోజు స్వచ్ఛ్ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ పేరున బ్యానర్లు పట్టి పోస్టర్లకే పరిమితం చేస్తూ ఫోటోలకు ప్రాధాన్యతనిస్తున్నారని , పారిశుద్ధ్యం మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉందన్నారు. పంచాయతీరాజ్ అధికారులు సిమెంట్ రోడ్లు ప్రవేట్ కాంట్రాక్టర్లకు ఇస్తూ రోడ్లు వేయించడమే తప్ప డ్రైనేజీలు వేయడం మరచిపో తున్నారని పలు వార్డులలో వాపోతున్నారు. కాల్వలలో మురుగునీరు రోడ్లపైకి పొర్లి పారుతున్నాయి అన్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా 52 వేల మందికి పైగా జనాభా ఉన్నదని పారిశుధ్య కార్మికులు రికార్డులలో అధికమంది ఉన్నప్పటికీ కొందరు మాత్రమే క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారన్నారు. పలు కార్యాలయాల్లో పారిశుద్ధ్య కార్మికులను వినియోగించుకుంటున్నారన్నారు. కొంతమంది పారిశుద్ధ్య కార్మికులు రాజకీయ నాయకుల ఇళ్లలో, పలుచోట్ల విధులు నిర్వహించడం పారిశుద్ధ్య పనుల్లోకి రాకపోవడం వలన చేసేవారికి పని ఎక్కువ ఉంది. కొందరిని స్వీపర్లుగా రికార్డులలో నమోదు చేసి పలు కార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్లుగా, రికార్డు క్లర్కులుగా ఉపయోగించుకుంటూ ఉన్నారని సమాచారం. జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# ఆదర్శ నేత సుందరయ్య స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

- సుందరయ్య వర్ధంతి సందర్భంగా
డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ.




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (ప్రజా జ్యోతి)** అణగారిన వర్గాల విముక్తి కోసం, దోపిడీలేని సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నేత పుచ్చలపల్లి సుందరయ్య నేటి యువతకు ఆదర్శమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే నాగేంద్రబాబులు పేర్కొన్నారు. మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని పురస్కరించుకొని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్ నందు ఉన్న అన్న క్యాంటీన్ వద్ద మజ్జిగ వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రబాబులు మాట్లాడుతూ 1913 మే 1న ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా అలుగానిపాడు గ్రామంలో జన్మించిన పుచ్చలపల్లి సుందరయ్య విద్యార్థి దశనుండే ఆదర్శభావాలతో కొనసాగాడన్నారు. తన బాల్యంలోనే అంటరానితనానికి వ్యతిరేకంగా, దోపిడీకి వ్యతిరేకంగా ప్రశ్నించి నాటి సమాజానికి ఆదర్శంగా నిలిచాడన్నారు. ఆనాటి నుంచి సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థలో రైతులు కూలీలు ఎదుర్కొంటున్న దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాడని పేర్కొన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా ప్రశ్నించిన ఆయన తత్వం ఆయనను కమ్యూనిస్టు భావజాలం వైపు నడిపించిందన్నారు. స్వాతంత్ర పోరాటంలో పుచ్చలపల్లె సుందరయ్య క్రియాశీలక పాత్రను పోషించాడని పేర్కొన్నారు. రైతు, కార్మికు ఉద్యమాలకు తన జీవితాన్ని అంకితం చేశారని వారు కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటం ఒక మహత్తర అధ్యాయమని, నిజాం నిరంకుశ పాలన, దొరల దోపిడీ, వెట్టి చాకిరి విధానాలకు వ్యతిరేకంగా సాగిన ఆ పోరాటానికి సుందరయ్య కీలక నాయకత్వం వహించారని తెలిపారు. తన సొంత ఆస్తులను కమ్యూనిస్టు పార్టీకి అంకితం చేసిన ఎర్రజెండా ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య అని వారు పేర్కొన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా పార్లమెంటులో పీడిత, తాడిత, దళిత, బహుజనుల, కార్మిక కర్షకుల హక్కుల సాధన కోసం గొంతెత్తి పాలకుల తప్పుడు విధానాలను ప్రశ్నించిన నిఖార్సైన కమ్యూనిస్టు నేత సుందరయ్య అని వారు తెలిపారు. అలాంటి ఆదర్శ నేతను ఆదర్శంగా తీసుకొని నేటి పాలకులు వ్యవహరిస్తున్న తీరు పై ప్రజలతో కలిసి యువకులు పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని ఆయన వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పులూరు బాల గురయ్య, ముడమాల ఓబుల్ రెడ్డి, పట్టణ నాయకులు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడి పిలుస్తోంది కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**కంబదూరు, మే 19:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిది లోని తిమ్మాపురంలో "బడి పిలుస్తోంది" కార్య్ర కమంలో భాగంగా కరప త్రాలను జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. "ప్రైవే ట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు", "రా కదలిరా ప్రభుత్వ పాఠ శాలకు" అనే నినాదాలతో విద్యా ర్థులు, ఉపాధ్యాయు లు, అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయా లు అందుబాటులో ఉన్నా యని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశా లల్లో చేర్పించాలని సూచిం చారు. అలాగే కంబదూరు మండలం పదో తరగతి ఫలితాల్లో జిల్లాలో రెండవ స్థానంలో నిలవడం అభినంద నీయమని పేర్కొంటూ మండ లవిద్యాధి కారులను ప్రత్యే కంగా అభినందించారు. 2026-27 విద్యా సంవ త్సరంలో కూడా మరింత మెరుగైన ఫలితాలు సాధిం చేలా కృషి చేయాలని విద్యా శాఖ అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బాలకిషన్ ఉపాధ్యాయులు, రవి ,కర్ణ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. మే 19.** గ్రంధాలయాలు విజ్ఞానాన్ని మరింత పెంపొందిస్తాయని విద్యార్థులు, యువత గ్రంధాలయానికి వచ్చి పుస్తక పఠనం చెయ్యాలని గ్రంథ పాలకురాలు బత్తుల జోగారత్నం అన్నారు. జిన్నూరు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో బాగంగా మంగళవారం గ్రంధాల యానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులచే గ్రంథాలయంలో ఆమె పుస్తకాలు చదివించి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం కిశోర వికాసంలో కార్యక్రమం లో పాలకొల్లు ఐ సి డి యస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి నాగరత్నం సూపర్వైజర్ కె మోహన రాణి బాలబాలికలకు చట్టాలపై అవగాహన, హక్కులపై అవగాహన కలిగించారు. ఆయుర్వేద వైద్యులు పి దుర్గా మల్లీశ్వరి బండారు వెంకట రమణ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు బూడి కృష్ణ, జిన్నూరు అంగన్వాడీ సిబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.


# నిమ్మలపాడు మైనింగ్ పై రాజకీయ దోపిడి దొంగలు పడ్డారు జాగ్రత్త

## వాలాసి పంచాయతీ ప్రజలకు

## అనంతగిరి మండల విలేకరుల సంఘం విజ్ఞప్తి.

**అనంతగిరి మండలం. మే 19. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. అనంతగిరి మండలంలో రాజకీయ దోపిడి దొంగలు బెడద ఎక్కువైంది ఎందుకు ఈ మాట అంటున్నామంటే ప్రజలు ఓటు వేసి గెలిపించిన ఎంపీటీసీలు. సర్పంచులు ఇతర హోదాలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ఏ ఒక్కరు దోపిడీకి బెదిరింపులకు సెటిల్మెంట్లకు పాల్పడలేదు కానీ ఏ హోదా లేని కొందరు వ్యక్తులు రాజకీయ పార్టీలను అడ్డం పెట్టుకొని ప్రజల్లో భయాందోళన సృష్టించి భూ వ్యాపారులు మైనింగ్ వ్యాపారుల నుండి లక్షలాది రూపాయలు అక్రమవసులకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. వాలాసి పంచాయతీ పరిధి నిమ్మలపాడు రాల గరువు. కరకవలస మొదలగు తదితర గ్రామాల గిరిజన రైతుల భూములలో అపారమైన కనీసంపద ఉంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలుసు సంపదను వెలికితీసేందుకు తగు చర్యలు తీసుకుని మైనింగ్ యాక్ట్ నిబంధన ప్రకారం కొంతమంది వ్యక్తులకు తవ్వకాలు జరిపేందుకు అనుమతులు మంజూరు చేశారు గిరిజన ప్రాంతం గనుక గిరిజన ప్రాంత వ్యక్తులకే అనుమతులు ఉన్నాయి. అనుమతి పొందిన వ్యక్తులు స్థానిక ప్రజానీకానికి కొంతమేర ఉపాధి చూపిస్తూ వస్తున్నారు. అయితేఇటీవల కాలంలో కొన్ని సంఘటనలు జరిగాయి. జరిగిన సంఘటనలను అడ్డం పెట్టుకొని ఎటువంటి రాజకీయ హోదా లేని వ్యక్తులు రాజకీయ పార్టీల పేరుతో ప్రజల్లోకి వెళ్లి గందరగోళం సృష్టిస్తున్నారు. గొడవలు పెడుతున్నారు రకరకాల ఆరోపణలు చేస్తున్నారు. మైనింగ్ ప్రాంత నాయకులు ఏ ఒక్కరు కూడా మైనింగ్ గూర్చి మాట్లాడరు కానీ ఇతర ప్రాంత వ్యక్తులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ పంచాయతీ ప్రజలను రెచ్చగొడుతున్నట్లు సమాచారం. ఎందుకు రెచ్చగొడుతున్నారు.ఏమి ఆశించి ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని స్థానిక విలేకరుల బృందం సర్వే చేయగా అనేక ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాజకీయ పార్టీల ముసుగులో ఉన్న కొందరు వ్యక్తులు ఎమ్మెల్యే. ఎంపీలు రాష్ట్ర మంత్రుల పేరుతో మైనింగ్ వ్యాపారులను కమిషన్ల పేర్లతో బెదిరిస్తున్నట్లు సమాచారం. అందుకే వాలాసిపంచాయతీ ప్రజలకు అంతరి మండల విలేకరుల సంఘం విజ్ఞప్తి చేస్తూ వాస్తవ సమాచారం పత్రికల ద్వారాతెలియజేస్తున్నాము. మీ సమస్యను మీరే పరిష్కరించుకోండి. మీ జిరాయితీ భూములలో ఖనిజ సంపద ఉన్నందున మీరే ఆలోచించుకోవాలి. ఇతరులకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా జాగ్రత్త పడాలని మా సూచన. ప్రజలకు వాస్తవాలు తెలియపరచడమేపత్రికలయొక్క ముఖ్య ఉద్దేశం. వాలాసిపంచాయతీ ప్రజలు నాయకులు ఒక్కసారి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి. మీ పేర్లు ఉపయోగించి కొందరు వ్యక్తులు విపరీతమైనదోపిడీకి పాల్పడుతున్నారు. ఈ దోపిడీదారులుఎవరు ఏం చేస్తుంటారు వాళ్ల పేర్లతో వివరాలు త్వరలో వెలుగులోకి.


# ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎంపీడీఓ పులయ్య




**నందవరం మే 19 (ప్రజాజ్యోతి):**మండలరిధిలో ని కౌశలం కార్య క్రమం క్రింద రిజిస్టర్ చేసుకు న్న నిరుద్యోగ యువ తకు స్కిల్ డెవల ప్మెంట్ శాఖ ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగ నియా మక పత్రాలు అందజే స్తారని ఎంపీడీఓ పులయ్య, డిప్యూటీ ఎంపీడీవో రామ చంద్ర పరి శీలించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ రిజిస్టర్ కాబడిన యువత తప్పనిసరిగా స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఎగ్జామ్ కు హాజరు కావలసి ఉంటుంది. నందవరం మండలంలో మొత్తం 908 మంది రిజిస్టర్ అయ్యారు. వీరందరూ వారికి కేటాయించిన తారీకులలో తప్పనిసరిగా ఎగ్జామినేషన్ కి హాజరు కావాలి. సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ వారు ముందుగా సమాచారం ఇస్తారు. కావున ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను మండలంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి.. ఎంఈఓ


మాట్లాడుతున్న ఎంఈఓ

**చాగలమర్రి, మే 19( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి న్యాయమతుల్లా అన్నారు. మంగళవారం ఆయన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, సాంకేతిక పరిజ్ఞానం పొందేందుకు పరిశోధన గదులను కూడా ఏర్పాటుచేసి టెక్నికల్ గా వారికి విద్యా భ్యాసం నేర్పించడం జరుగుతుం దన్నారు. సమ దుస్తులతో పాటు, బూట్లు టై, పాఠ్య పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసే ప్రతి పథకంలో భాగస్వాములై పిల్లల భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. నాణ్యమైన విద్య, నాణ్యమైన ఆహారం, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు, క్రీడాస్థలం ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొదటి తరగతిలో గవర్నమెంట్ పాఠశాలలో 290 మంది, ఎయిడెడ్ పాఠశాలల్లో 11 మంది, ప్రైవేట్ పాఠశాలల్లో 323 మంది, మొత్తం 624 మందిని ఇప్పటివరకు అడ్మిషన్లకు నమోదు చేసుకున్నామన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించేందుకు పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు విద్యార్థినిలకు ప్రత్యేకమైన చొరవ తీసుకుని పాస్ కానీ సబ్జెక్టుల పైన వారికి ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులు కానీ ప్రతి ఒక్క విద్యార్థిని పాఠశాలకు పంపించి కోల్పోయిన సబ్జెక్టులను ఉత్తీర్ణులు అగునట్లుగా సహకరించాలని తల్లిదండ్రులను కోరారు.

# వన్యప్రాణాలపై మానవత్వం చాటుకున్న తోట పాండు, రాజోలి గజేంద్రనాయుడు



**నందవరం మే 19(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని కొందరు యువకులు నందవరం పూలు చింత ఎత్తిపోతల చెరువు పంప్ హౌస్ దగ్గర 20 కోతులకు ఆహారం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడేవి ఆ పరిస్థితిని చూసి అక్కడ ఉన్న నందవరం గొర్రె కాపర్లు నందవరం లోని యువకులకు పరిస్థితి వివరించడం జరిగింది. వెంటనే మూగజీ వాలకు ఆహారం టమోటాలు ,పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్స్ కోతులకు ఆహారం ఇవ్వడం జరిగిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట పాండు, రాజోలి గజేంద్రనాయుడు ,ఒంటెద్దు రాము, రాజోలు రామకృష్ణ, దేవుళ్ళ శీను పాల్గొన్నారు.

# ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఆధ్వర్యంలో ప్రపంచ స్థాయి క్రీడా అకాడమీకి శంకుస్థాపన

ప్రాజెక్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జన్మే జయ మహా పాత్ర.



**ముత్తుకూరు ,మే 19 (ప్రజా జ్యోతి)** ఎస్ ఈ ఐ ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రపంచ స్థాయి సమగ్ర క్రీడ అకాడమీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు ప్రాజెక్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జన్మే జయ మహా పాత్ర తెలిపారు. సి ఎస్ ఆర్ నిధులు 4.5 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తున్నట్లు సీఈవో పేర్కొన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి చైర్మన్ తారెక్ మహమ్మద్ సుల్తాన్ అల్ ముగైరి , డైరెక్టర్ సైరన్ ఎరాచ్ కూపర్, ఎస్ ఈ ఈ పి ఐ డైరెక్టర్ డాక్టర్ బి.వి రాంకుమార్, సి ఆర్ సి డైరెక్టర్ ఎస్పి మనోజ్ కుమార్ సమక్షంలో శంకుస్థాపన నిర్వహించినట్లు సీఈఓ వెల్లడించారు. పూర్తిస్థాయిలో ఇక్కడ మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్లో రైతులు అందుబాటులో ఉండాలి







**వ్యవసాయఅధికారి కే. సింహాచలం.**

**ప్రజాజ్యోతిరిపోర్టర్ :- యం. నరేష్.పాతపట్నం** మండలంలో వ్యవసాయ అధికారి కార్యాలయంలో స్థానిక గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు/ఎంపీఈవోలు కు తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రానున్న ఖరీఫ్ కాలంలో అందించే విత్తనాలు ఎరువులు సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని రైతులకు అందించవలసిందిగా కోరారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కొరకు ఇంకా 5 రోజులు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేయడం జరిగింది. అలాగే ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు యాప్ ను రైతులందరితో మొబైల్లో డౌన్లోడ్ చేయించవలసిందిగా తెలియజేయడమైనది. దీనివలన రైతులందరూ కూడా వ్యవసాయ సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవడానికి వీలవుతుందన్నారు.

# వైఎస్ షర్మిళ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉమ్మిడి వెంకటరావు

**--వెంటనే ప్రత్తిపాడు కాంగ్రెస్ ఇంచార్జిగా ఉమ్మిడి వెంకట్రావు నియామకం**

**కాకినాడ జిల్లా మే 19 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఈ రోజు విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన ఉమ్మిడి వెంకట్రావు,ఊటాశ్రీను,రామకుర్తి సూర్యనా రాయణ, యనుమల రాజా,దొంతంశెట్టి చంద్రశేఖర్,గూనాపు శ్రీనివాస్,యనుమల కిరణ్,ఈపీ రమణ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఉమ్మిడి వెంకట్రావు 2019లో ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన విషయం తెలిసిందే.అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఉమ్మిడి వెంకట్రావును ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా నియమించినట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది. ఈ నియామకాన్ని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,కాంగ్రెస్ కమిటీ కమిటీ అధ్యక్షుడు ఎంఎం పల్లంరాజు,కాకినాడ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు (చిట్టిబాబు) సమక్షంలో ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జి గణేష్ యాదవ్,జాయింట్ సెక్రెటరీ పాలక్ వర్మ,పార్లమెంట్ ఇంచార్జి మల్లెపూడి రాంబాబు



పెద్దాపురం ఇంచార్జి మలకల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.పార్టీని గ్రామ స్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్థానిక మీడియాకు తెలిపారు.

# దారాలమ్మ తల్లి జయంతి ఉత్సవాలు

**--ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన పొల్లూరు గ్రామంలోని దారాలమ్మ తల్లి ఆలయం.**

**--తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు భారీగా తరలివచ్చిన భక్తులు.**

**--భక్తిశ్రద్ధల మధ్య దారాలమ్మ తల్లి 56వ పుట్టినరోజు వేడుకలు.**

**--అర్చకుల అయినవిల్లి కుమారస్వామి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, తీర్థప్రసాదాల పంపిణీ.**

**మోతిగూడెం ప్రజాజ్యోతి మే 19 :** మోతుగూడెం పంచాయతీ పరిధిలోని పొల్లూరు గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ దారాలమ్మ తల్లి వారి 56వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక అలంకరణ, అర్చనలు, హారతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వేడుకల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలైన మోతుగూడెం, పొల్లూరు మరియు సమీప ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేకంగా తీర్థప్రసాదాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు స్వయంగా భక్తులకు సేవలు అందిస్తూ, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, ప్రసాదం, దర్శనం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామ దేవత దారాలమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా అమ్మవారి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కీలుగు వెంకటేశ్వర్లు, సిహెచ్. రమేష్, శివరామకృష్ణ, పేపకాయల శ్రీను, ఎంఆర్‌వీ రమణ, మల్లికార్జున్, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే



గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఆన్లైన్ ఔషధ విక్రయాలపై పోరాటం చేస్తాం..

**నేడు మెడికల్ షాపులు బంద్..**

**కదం తొక్కిన మందుల షాపుల యజమానులు**

**బంద్ నిర్వహణపై తహసిల్దార్ కు వినతి......**







**చాగలమర్రి , మే 19( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఆన్లైన్ ఔషధ విగ్రహాలపై తాము పోరాటం చేస్తున్నామని అఖిలభారత కెమిస్ట్ లు, డ్రగ్గిస్టుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాప్ యజమానులు బందు పాటిస్తున్న సందర్భంగా తమరికి విన్నపమును తెలియజేస్తూ మెమోరండం తాసిల్దార్ కు మంగళవారం ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికల్ షాపు యజమానులు నాగేంద్ర కుమార్, శివ, మురళీకృష్ణ, సురేంద్ర, మహబూబ్ హుస్సేన్ రఘురాం వెంకటరమణ లు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలన్నారు. ఆన్లైన్లో నకిలీ ప్రమాదకర మందులు సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని ఆన్లైన్ సేవలను రద్దు చేయాలన్నారు. శాంతియుతంగా జరిగే బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో అపోలో ఫార్మసీ, మెడ్ ప్లస్, తదితర మందుల షాపు యజమానులు పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి




**వేలేరుపాడు :19 మే వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్)** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి కార్యక్రమం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో జరిగింది.ముందుగా సుందరయ్య చిత్రపటానికి గుమ్మల వెంకట నరసయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ధర్ముల రమేష్,జిల్లా నాయకులు మడివి దుర్గారావు లు మాట్లాడుతూ పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, నిస్వార్థ త్యాగశీలీ, దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు వ్యవస్థాపకుడు,కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ని కొనియాడారు. నేటి రాజకీయ నాయకులు గెలవగానే ఆడంబరాలు, చుట్టూ మంది మార్బలం తోటి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు,కానీ సుందరయ్య రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన కాలములో సైకిల్ మీదే పార్లమెంటుకు వెళ్లేవారని , నీతికి, నిజాయితీకి నిలువుటద్దమని కొనియాడారు. తనకు వాటాగ వచ్చినటువంటి వ్యవసాయ భూమిని కూడా పేద ప్రజలకు పంచి ఇచ్చినటువంటి మహోన్నత వ్యక్తని గుర్తు చేశారు. సుందరయ్య ఏ ఆశయాల కోసం అయితే పనిచేశారో ఆ ఆశయాలను సాధించటం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కొత్త వెంకటేశ్వర్లు,శ్రీను,ప్రకాష్,ఏసుబాబు,వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

## 61 మద్యం బాటిళ్లు స్వాధీనం

**- ఒకరి అరెస్ట్**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 19 (ప్రజాజ్యోతి)** 61 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు బద్వేల్ అర్బన్ ఎస్సై చిరంజీవి తెలిపారు. స్థానిక పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బద్వేల్ పట్టణం మహబూబ్ నగర్ వీధిలో నివాసం ఉండే షేక్ మహమ్మద్ హుస్సేన్ అలియాస్ కాట్రాజ్ అనునతను పోలీస్ వారిని చూసి పారిపోతుండగా అంతలో పోలీస్ వారు సదరు వ్యక్తిని పట్టుకొని తన వద్ద ఉన్న ప్లాస్టిక్ సంచిని తనిఖీ చేయగా షాట్ విస్కీ 180 ఎంల్ కు చెందిన మొత్తం 61 మద్యం బాటిళ్లు లభించినవి విచారణలో, ఎటువంటి చట్టబద్ధమైన లైసెన్స్ కుండానే వైన్ షాప్ నుండి మద్యం కొనుగోలు చేసి, తన ఇంటి వద్ద నిల్వ ఉంచుకొని, ముద్రిత ధర కంటే అధిక ధరలకు విక్రయించుచున్నట్లు అంగీకరించారు. అందువలన సదరు వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరేళ్ల గంగమ్మ తల్లి తిరునాళ్లు ఘనంగా నిర్వహణ



మైలవరం మండలంలోని దోడియం గ్రామం లో వేటలతో ప్రత్యేక పూజలు.. వందలాదిమందికి అన్నదానం. మైలవరం మండల పరిధిలోని దొడియం పొలిమేర సమీపంలో ఉన్న ఆరేళ్ల గంగమ్మ తల్లి ఆలయంలో తిరునాళ్ల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి గుడి ప్రతిష్ట జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దొడియం, వద్దిరాల, నక్కావనిపల్లి, ముక్కబావిపల్లి గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా 35 వేటలు కోసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. మహిళలు బోనాలు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాల్లో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని కోరుతూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

## నామన బుజ్జి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తలారి



**తాళ్లపూడి,జూన్ 28,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి గ్రామానికి చెందిన కాపు నాయకులు నామన బుజ్జి భార్య సీత రామకుమారి ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందడం జరిగింది. ఈ నేపథ్యంలో తాళ్లపూడి మండలానికి చెందిన పలు పలువురు వైసీపీ నాయకులతో బుజ్జి నివాసానికి చేరుకుని సీత రామకుమారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కొవ్వూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు.

# చాగలమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిమాపక భద్రత మరియు ఫైర్ ఎక్స్టింగ్విషర్ పై అవగాహన కార్యక్రమం







**చాగలమర్రి , మే 19( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (గ్రానజ) అగ్నిమాపక భద్రత మరియు ఫైర్ ఎక్స్టింగ్విషర్ (అగ్నిమాపక యంత్రం) వాడకంపై స్టేషన్ ఫైర్ ఆఫీసర్ భీముడు నాయక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భీముడు నాయక్ మాట్లాడుతూ ఆసుపత్రిలోని మండే స్వభావం గల వస్తువులు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్లు లేదా ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణ నష్టాన్ని నివారించడానికి సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంజలి , ఫార్మసిస్ట్ రాజేష్ , ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ నాయక్ , స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి , ఆశా వర్కర్లు , సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# గువ్వల చెరువు ఘాట్ రోడ్ లో బోల్తా పడిన ఆయిల్ ట్యాంకర్





**రామాపురం మే 19 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని గువ్వలచెరువు ఘాట్ రోడ్డులో ఓ ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్యాంకర్లో ఉన్న ఆయిల్ రోడ్డుపై భారీగా పారిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రోడ్డుపై ఆయిల్ వ్యాపించడంతో ద్విచక్ర వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఏర్పడింది. పలువురు వాహనదారులు జారిపడే పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. రామాపురం ఎస్సై శివకుమార్ ఆదేశాల మేరకు రామాపురం పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. రోడ్డుపై జారుడు తగ్గించేందుకు కంకర చిప్స్ వేయించి వాహనాల రాకపోకలను నియంత్రించారు. అయినప్పటికీ ఘాట్ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వెళ్లాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.

# మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్ర వర్మ**

**-- ఎం.ఎం. మాలకొండయ్య సమక్షంలో మత్స్యకార సేవ పథకం అమలు కార్యక్రమం**



**బాపట్ల మే 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ అమలు చేస్తున్న మత్స్యకార సేవ పథకం ద్వారా నిజమైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ సూచించారు. మంగళవారం బాపట్ల కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన జిల్లాస్థాయి మత్స్యకార సేవ పథకం అమలు కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. మాలకొండయ్యతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం డీబీటీ విధానంలో భృతిని నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందన్నారు. ఈ ఏడాది జిల్లాలో 14,447 మత్స్యకార కుటుంబాలకు వేట నిషేధ భృతి అందుతున్నట్లు తెలిపారు. బాపట్ల జిల్లా రాష్ట్రంలో మత్స్య సంపద ఉత్పత్తిలో 5వ స్థానంలో నిలిచిందని పేర్కొన్న ఆయన, 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో భారీ స్థాయిలో చేపలు, రొయ్యల ఉత్పత్తి నమోదైందన్నారు. మత్స్యకారులకు ఆయిల్ సబ్సిడీ, బీమా, పెన్షన్, విద్యుత్ రాయితీలు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ ఫేజ్-2 పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సముద్ర నాచు మొక్కల పెంపకం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని కలెక్టర్ చెప్పారు. చిన్నగంజాం మండలంలో సముద్ర నాచు పెంపకం జరుగుతుండటం జిల్లాకు గర్వకారణమన్నారు. పర్యాటక రంగాన్ని మత్స్యకారులకు ఇబ్బంది కలగకుండా అభివృద్ధి చేస్తున్నామని, సూర్యలంక బీచ్లో ప్రత్యేక చర్యలు చేపట్టామని కలెక్టర్ వెల్లడించారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందన్నారు. రేపల్లె, బాపట్ల, చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో వేలాది మంది లబ్ధిదారులకు నిషేధ భృతి అందుతోందన్నారు. మత్స్యకార సొసైటీల బలోపేతంతో మరిన్ని ప్రభుత్వ ప్రయోజనాలు పొందవచ్చన్నారు. చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. మాలకొండయ్య మాట్లాడుతూ, మత్స్యకారులకు బీమా, కోల్డ్ స్టోరేజీలు, గోదాముల ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. మత్స్యకారుల పిల్లలు విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాపారావు మాట్లాడుతూ, మత్స్యకార భరోసా పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. కార్యక్రమం అనంతరం మత్స్యకార సేవ పథకం లబ్ధిదారులకు ప్రతీకాత్మక చెక్కును జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాపారావుతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, అనగాని శివప్రసాద్, డైరెక్టర్లు రామకృష్ణ, నగేష్, డెల్టా ప్రాజెక్టు మేనేజర్ పంతాని మురళి, మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ గాలి దేవుడు, అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## దువ్వూరు మండల రైతులందరికి...రైతు పండుగ

**దువ్వూరు,మే19 ( ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలం రైతులందరికీ ముఖ్య సమాచారం మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మే 22వ తారీకు నుంచి 24 వ తారీకు వరకు కడపలోని మేడా కన్వెన్షన్ సెంటర్లో, రైతు పండగ, అనగా అగ్రి ఇన్నోవేషన్ అర్టికల్చర్ ఎక్స్పో జరుగుతుందని. ఈ మేళాలో వ్యవసాయానికి సంబంధించిన ఆధునిక పద్ధతులు ఆధునిక పరికరాలు శాస్త్రవేత్తలతో సంప్రదింపులు పరికరాల స్టాల్స్ మరియు కొత్త రకాల విత్తనాలు పురుగుమందులు ఎరువులు యొక్క స్టాల్స్ ఉద్యానవన, పశు పోషణ మత్స్యకార మార్కెటింగ్ మరియు బ్యాంకు వారి స్టాల్స్, ఈ మూడు రోజులు రైతు పండగ నిర్వహిస్తున్నారు కావున పైన తెలిపిన స్కానర్ ద్వారా రైతులు నమోదు చేసుకోవాలని,దువ్వూరు మండల రైతులకు కు మే 23వ తారీకు కేటాయించారని తెలిపారు. మండల రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి కోరారు.






## క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం



**లిమెలియాపుట్టి (ప్రతినిది)ప్రజా జ్యోతి మే 19** మెలియాపుట్టి గ్రామ నివాసి కాళ్ల రాము(వయస్సు: 35 సంవత్సరాలు) ప్రస్తుతం హైదరాబాద్లోని సరూర్ నగర్ ప్రాంతంలో భవన నిర్మాణ కార్మికుడు (మేస్త్రీ కూలి) గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవలే రాము గారికి క్యాన్సర్ (ఝుఅఎవతీ)ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి చాలా విషమంగా ఉంది. ఆయన మీద భార్య మరియు 5 సంవత్సరాల కుమారుడు ఆధారపడి ఉన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబం. ఇంటి పెద్ద దిక్కుకే ఇలాంటి మహమ్మారి సోకడంతో ఆ కుటుంబం పూర్తిగా రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. క్యాన్సర్ హాస్పిటల్ వైద్యుల సమాచారం ప్రకారం వైద్యానికి ,దాదాపు రూ. 10 లక్షల నుండి 15 లక్షల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. అంత పెద్ద మొత్తాన్ని భరించే శక్తి ఆ పేద కుటుంబానికి లేకపోవడం వలన తమ వంతు సహాయంగా ఈరోజు మెలియాపుట్టి గ్రామ నీటి సంఘం అధ్యక్షురాలు శ్రీమతి అనపాన. రాజరత్నం మరియు శ్రీకాకుళం టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రెటరీ అనపాన. రాజశేఖర్ రెడ్డి 10,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని స్థానిక యువత ద్వారా ఆ కుటుంబానికి అందజేయడం జరిగినదిలి.

## దువ్వూరులో...ఘనంగా నీలం సంజీవరెడ్డి జయంతి వేడుకలు



**దువ్వూరు,మే19 (ప్రజా జ్యోతి)** దేశానికి నీలం సంజీవరెడ్డి ఎనలేని కృషి చేశారని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లదిమ్ము రెడ్డి వెంకటేశ్వర రెడ్డి లు పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి జయంతి వేడుకలు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రమైన దువ్వూరులో నీలం సంజీవరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత రెడ్డి సంఘం తరపున రెడ్డి సంఘం సభ్యులు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్ము రెడ్డి వెంకటేశ్వర రెడ్డి లు మాట్లాడుతూ నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా ఎన్నికై రాయలసీమ పేరు ప్రతిష్టలు నిలబెట్టారన్నారు. అలాగే కేంద్ర మంత్రిగా, లోక్ సభ స్పీకర్ గా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ పార్టీ జాతీయఅధ్యక్షులుగా, వివిధ పదవులు అలంకరించిన గొప్ప వ్యక్తి నీలం సంజీవరెడ్డి అని కొనియాడారు. సంజీవరెడ్డి దేశానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. అలాంటి వ్యక్తి వర్ధంతిని మనం జరుపుకోవడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. ప్రజల మన్ననల ను పొందిన రాజకీయవేత్త నీలం సంజీవరెడ్డిని తెలిపారు. ఆయన జన్మించినది అనంతరం జిల్లా అయిన దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు,రాజకీయ నాయకుల మద్దతును కూడ కట్టుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బోమ్ము లక్ష్మీ పుల్లారెడ్డి , రాజుపాలెం మండలం రైతు విభాగం అధ్యక్షులు బండి మల్లారెడ్డి,,రెడ్డి సంఘము సభ్యులు అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోట రాజారెడ్డి , శివారెడ్డి, యనమల పెద్ద అంకిరెడ్డి, బండి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమ్యూనిటీ హాళ్లకు ఏలూరి ప్రతిపాదనలు

**57 హాళ్ల మంజూరుకు మంత్రి సవితమ్మకు వినతి**



**పర్చూరు మే 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పర్చూరు నియోజకవర్గంలో బీసీ వర్గాల కోసం 57 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను కోరారు. మంగళవారం తాడేపల్లిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలిసి మంత్రిని కలిసి నియోజకవర్గ సమస్యలను వివరించారు. మార్టూరు, చిన్నగంజాం, ఇంకొల్లు, పర్చూరు, యద్దనపూడి, కారంచేడు మండలాల్లో అధిక సంఖ్యలో బీసీ కాలనీలు ఉన్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో శుభకార్యాలు, సమావేశాలకు తగిన భవనాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. ఈ నేపథ్యంలో మొత్తం 57 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేశారు. మంత్రి సవితమ్మ సానుకూలంగా స్పందిస్తూ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కమ్యూనిటీ హాళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీసీ వర్గాలకు సామాజిక, సాంస్కృతిక కార్యకలాపాలకు శాశ్వత వేదికలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, బీసీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం వద్ద నిరంతరం కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు.

# మల్బరీ తోటల సాగును ప్రోత్సహించాలి







**.-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.**

**కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో సిల్క్ సమగ్ర-2 కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మధుర సిరి చాకీ పెంపక కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**

**కుందుర్పి మండలం : ప్రజా జ్యోతి న్యూస్ (మే 19 వ తేదీన.)** నేడు కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో సిల్క్ సమగ్ర-2 (2023-24) కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మధుర సిరి చాకీ పెంపక కేంద్రాన్ని, సెరికల్చర్ లో జరిగే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.గ్రామంలో సి.ప్రశాంత్ వా/హా సి.బసవరాజుకు చెందిన చాకీ పెంపక కేంద్రంలో షెడ్డు,పరికరాల కోసం 9.75 లక్షల రూపాయల సబ్సిడీ అందించడం జరిగింది.ఈ సందర్భంగా రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.చాకీ పెంపక కేంద్రం ఏర్పాటు,శిక్షణ,ఇతర ప్రక్రియలు,సెరికల్చర్ షెడ్ల,రేరింగ్స్, మల్బరీ ప్లాంటేషన్,హార్వెస్టింగ్ ప్రక్రియ,నీటి వాడకం,ప్లాంట్ల రకాలు,స్ప్రింక్లర్ల ఉపయోగం,తదితర వివరాల గురించి జిల్లా కలెక్టర్ సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు.ఎనుముల దొడ్డి పంచాయతీ స్వగ్రామం నందు మల్బరీ తోటల సాగును మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిల్క్ సమగ్ర కార్యక్రమం కింద లో-కాస్ట్ రేరింగ్ షెడ్లని ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని, దాని ద్వారా తక్కువ ధరతో షెడ్లను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని,ఎక్కువ మంది రైతులు షెడ్ల ఏర్పాటుకు ముందుకు వస్తారన్నారు.పట్టు పరిశ్రమ కింద మల్బరీ సాగును విస్తరించాలని,దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చాకీ పెంపక కేంద్రం ద్వారా ఎక్కువ మంది రైతులకు శిక్షణలు అందించాలన్నారు.జిల్లాలోని ఈ ప్రాంతాన్ని హిందూపురంలా పట్టు పరిశ్రమకు పేరు వచ్చేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.మల్బరీ తోటల విస్తరణకు మరియు షెడ్ల పెంపకానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిరికల్చర్ ఏడి రేణుక, తహసీల్దార్ ఓబులేసు,టెక్నికల్ అధికారి బసవరాజు, విఆర్వో అశోక్, విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్ తిప్పేస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ అపర్ణ,వ్యవసాయ శాఖ అధికారి,ఆయా శాఖల అధికారులు,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# మొబైల్ రికవరీలో బాపట్ల పోలీసుల దూకుడు

**5 విడతల్లో 1125 ఫోన్లు బాధితులకు అందజేత.. రికవరీ శాతం 70కి పెంపు**




**బాపట్ల మే 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ తిరిగి దొరకడం కష్టమేనన్న భావనను బాపట్ల జిల్లా పోలీసులు చెరిపేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యేక బృందాల సమన్వయంతో మొబైల్ ఫోన్లను వేగంగా ట్రేస్ చేస్తూ బాధితులకు అందజేస్తున్నారు. 5వ విడత మొబైల్ రికవరీ పంపిణి కార్యక్రమంలో భాగంగా రికవరీ చేసిన 166 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ మంగళవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధితులకు స్వయంగా అందజేశారు. ఈ ఫోన్ల మొత్తం విలువ సుమారు రూ.33 లక్షల 20 వేలుగా ఉంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నేటి కాలంలో మొబైల్ ఫోన్ ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలక సాధనంగా మారిందన్నారు. బ్యాంకింగ్ సేవలు, వ్యక్తిగత సమాచారం, విద్య, ఉద్యోగాలు, వ్యాపార లావాదేవీలు అన్నీ మొబైల్ ద్వారానే సాగుతున్న నేపథ్యంలో ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు తీవ్ర ఆందోళనకు గురవుతాడన్నారు. అలాంటి ప్రతి ఒక్కరికి అండగా నిలవాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖలో ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసి పని చేస్తున్నామన్నారు.ప్రత్యేక బృందం, స్థానిక పోలీసులు సమన్వయంతో ఇప్పటి వరకు 5 విడతల్లో మొత్తం 1125 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.2 కోట్ల 25 లక్షలు ఉంటుందని వెల్లడించారు. గతంలో 30 శాతంగా ఉన్న మొబైల్ రికవరీ శాతం ప్రస్తుతం 70 శాతానికి చేరుకుందని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించే దిశగా చర్యలు కొనసాగిస్తున్నామన్నారు.ఇతర జిల్లాలు, రాష్ట్రాల్లో ఉన్న మొబైల్ ఫోన్లను కూడా సంబంధిత పోలీస్ శాఖల సహకారంతో ట్రేస్ చేసి బాధితులకు అందిస్తున్నామని తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు జజు×= పోర్టల్‌లో కంప్లైంట్ నమోదు చేయాలని సూచించారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు చేసే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సరైన ఆధారాలు లేని ఫోన్లు కొనరాదని హెచ్చరించారు. మొబైల్ షాప్ నిర్వాహకులు కూడా తగిన ధృవీకరణ లేకుండా లాక్ ఓపెన్ చేయరాదన్నారు. ఐఎంఈఐ నంబర్‌ను సిఈఐఆర్ లేదా కేవైఎం యాప్ ద్వారా తప్పనిసరిగా తనిఖీ చేయాలని సూచించారు.దొంగిలించిన మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయం చట్టరీత్యా నేరమని, అలాంటి వ్యవహారాల్లో పాల్గొంటే క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉందని ఎస్పీ హెచ్చరించారు. మొబైల్ రికవరీలో సోషల్ మీడియా సీఐ వి. సూర్యనారాయణ ఆధ్వర్యంలోని ప్రత్యేక బృందం సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ఏ. శ్రీనివాసరావు, సిహెచ్. చంద్రమౌళి, ఎండి. మోయిన్, పి. జగదీష్ నాయక్, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ వి. సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, ఐటీ కోర్ ఎస్సైలు నాగేశ్వరరావు, అనూష తదితరులు పాల్గొన్నారు.

# జాగ్రత్తలను పాటిస్తే వేసవిలో ఆనందంగా గడిపేయవచ్చు



**గోపవరం మే 19 (ప్రజా జ్యోతి న్యూస్)** వేసవిలో జాగ్రత్తలను పాటిస్తే ఆనందంగా గడిపేయవచ్చని, డిప్యూటీ సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ అన్నారు. బద్వేల్ మండలంలోని బయనపల్లెలో మంగళవారం లార్వా, ఫీవర్ ,డయేరియా కేసులపై వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి సెంటర్ ను సందర్శి. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ, రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున, ఉదయం 10 గంటలలోపు సాయంత్రం ఐదు గంటల తర్వాత బయట పనులను చూసుకోవాలన్నారు. బయటకు పోవలసి వస్తే గొడుగు, తెల్లని నూలు వస్త్రాలు, చలువ అద్దాలను ధరించాలన్నారు. మజ్జిగ, టెంకాయ నీళ్లు, పండ్ల రసాలు, తేలికగా జీర్ణమయ్యే పదార్థాలను తీసుకోవాలన్నారు. కుండలోనున్న మంచినీటిని త్రాగాలన్నారు. ఈ సర్వేలో లార్వా ఉన్న నీటిని వాడకుండా ఉండాలని అలాగే. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను వైద్య సిబ్బంది వద్ద అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. 104, విలేజ్ హెల్త్ క్లినిక్ లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. నిరంతరం వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి, వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ భవాని, వైద్య సిబ్బంది అఖిలభాను, రాజమ్మ, బాలరాణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేవాలయం ప్రారంభోత్సవానికి హాజరైన

**: ఎంపీ. ఎమ్మెల్యే**



**గోపవరం మే 19 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ దగ్గర బోడపాటి గ్రామంలో నూతన ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానీ కి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి హాజరయ్యారు దేవాలయ పూజారి సాధారణంగా ఆహ్వానించి అక్కడ దేవాలయం విశిష్టత గురించి వివరించడం జరిగింది. ఆలయ పూజారి ప్రత్యేక పూజలు చేసి ఎల్లవేళలా ఆ దేవుని కృప కటాక్షము లు కలిగి ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధా మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి. జడ్పిటిసి మెంబర్ వంకెల చిన్న పోలిరెడ్డి బద్వేల్ మున్సిపాలిటీ చైర్మన్ వాక మల్ల రాజగోపాల్ రెడ్డి. బోడపాటి రామసుబ్బారెడ్డి. బద్వేల్. బి మఠం . బి. కోడూరు మండల వైయస్సార్సీపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# టైమ్ స్కేల్ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఉపకులపతి



**బాపట్ల మే 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పి.వి. సత్యనారాయణను బాపట్ల వ్యవసాయ కళాశాల సహా అనుబంధ కళాశాలల టైమ్ స్కేల్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ సేవా సంబంధిత సమస్యలు, పెండింగ్ అంశాలను ఉపకులపతి దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని డాక్టర్ పి.వి. సత్యనారాయణ వారికి హామీ ఇచ్చారు.విశ్వవిద్యాలయం అభివృద్ధికి ఉద్యోగుల సహకారం అవసరమని పేర్కొన్న ఉపకులపతి, పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఏ. మణి, టైమ్ స్కేల్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి ప్రతినిధులు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన విజయవంతానికి ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలి

**బాపట్ల జిల్లా కలెక్టర్ పిలుపు**



**బాపట్ల మే 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది అయిన జనగణన ప్రక్రియలో ప్రజలు చురుకుగా పాల్గొని ఖచ్చితమైన వివరాలు అందించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్వినోద్ కుమార్ వాసుదేవా, ఐఏఎస్ సూచించారు.2027 జనగణన కార్యక్రమంలో భాగంగా మంగళవారం కలెక్టర్ నివాసంలో జనాభా లెక్కల సేకరణ నిర్వహించగా, కలెక్టర్ తన కుటుంబ సభ్యుల వివరాలను అధికారులకు నమోదు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన ద్వారా సేకరించే గణాంకాలు ప్రభుత్వానికి భవిష్యత్ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం తదితర రంగాల్లో సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. అందువల్ల ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా నిజమైన వివరాలను అందించాలని కోరారు.అలాగే లెక్కల సేకరణలో పాల్గొనే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రతి సమాచారాన్ని నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. జనగణన విజయవంతం కావడానికి ప్రజల సహకారం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నీ కలిసిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్



**గోపవరం మే 19 (ప్రజా జ్యోతి న్యూస్)** రైతు శ్రేయస్సు కోసం మరింత కృషి చేయాలని నాగేంద్ర మాధవ్ పిలుపు నిచ్చారు. అందులో భాగంగా సుప్రజ పనితీరుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ప్రశంసల జల్లు కురిపించారు. పండిట్ దీన్ దయాల్ ప్రశిక్షణ కార్యక్ర మంలో భాగంగా కడప నగరానికి విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ నాగేంద్ర మాధవ్ గారిని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సుప్రజ మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా బద్వేల్ నియో జ కవర్గంలో వ్యవసాయ మా ర్కెట్ కమిటీ ద్వారా రైతులకు అందుతున్న సేవలు, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె నాగేంద్ర మాధవ్ గారికి వివరించారు. రైతు శ్రేయస్సే ముఖ్యం అని పీవీ నాగేంద్ర మాధవ్ సుప్రజ గారి వివరణపై స్పందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఆమె పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా, రైతు శ్రేయస్సు కోసం భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడుతూ, ఇంకా బాగా పనిచేయాలని ఆమెకు దిశానిర్దేశం చేశారు. చైర్‌పర్సన్‌గా రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది. సుప్రజ బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని కోరారు. ఈ సమావేశంలో పలువురు బీజేపీ ముఖ్య నేతలు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,